


# మెహెర్‌బాబా

అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక


సంపుటి :15 సంచిక: 10 హైదరాబాద్ 2016 ఫిబ్రవరి పేజీలు 40

Please visit : www.srimeherbaba.com వార్షిక సభ్యత్వం : రూ.100/-

# గుంటూరు సెంటర్ 52వ వార్షికోత్సవం

గుంటూరు సెంటర్‌లో అవతారుని జన్మదిన వేడుకలు ఫిబ్రవరి 18 నుండి 28 వరకూ పలువురి బాబా ప్రేమికుల ఇళ్ళలో ప్రేమిక సహవాస్‌లు నిర్వహిస్తున్నట్లు శ్రీ బి.డి. నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం, స్థానిక బాబా సెంటర్ 52వ వార్షికోత్సవం మార్చి 1న ఉదయం నుండి నిర్వహిస్తున్నట్లు శ్రీ బి.డి. నరసింహారావు తెలిపారు. కాగా, బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో తప్పక పాల్గొనవల్సిందిగా ఆయన కోరుతున్నారు.

# ఖమ్మం బాబా సెంటర్

## 53వ వార్షికోత్సవము

అవతార్ మెహెర్‌బాబా ఖమ్మం సెంటర్ 53వ వార్షికోత్సవము సందర్భంగా 14.05.2016 ఉదయం 7 గంటల నుండి 15.05.2016 మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రేమిక సహవాస్ ఏర్పాటుచేయుటకు నిర్ణయించినట్లు శ్రీ ఆర్. రామచంద్రయ్య, (9848607718) ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమంలో మెహెరాబాద్ నుండి శ్రీ మెహెర్‌నాథ్ కల్చూరి ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు. సహవాస్‌లో పాల్గొనుటకు ప్రతి సెంటరు నుండి ఎందరు వస్తున్నది ఫిబ్రవరి 29లోగా తెలియజేయవలెనని, అలాగే, భజనలు, పాటలు పాడువారు ఆయా బాబా సెంటర్‌ల తరపున పాల్గొనవలెనని శ్రీ రామచంద్రయ్య కోరుతున్నారు. వ్యక్తిగతంగా పంపబడే ప్రతిపాదనలు అంగీకరించరని ఆయన అన్నారు. మరిన్ని వివరాలకు శ్రీ ఆర్. రామచంద్రయ్య, చైర్మన్, ఎ.యం.బి.ఛారిటబుల్ ట్రస్టు, ఖమ్మం, ఫోన్: 9848607718 సంప్రదించగలరు. అధిక సంఖ్యలో బాబా ప్రేమికులు పాల్గొని అవతారుని ఆశీశ్శులు అందుకోవల్సిందగా కోరుతున్నారు.

# మెహెర్‌బాబా పత్రిక

మెహెర్ నామ వ్యాప్తికి మీ బంధుమిత్రులలో కనీసం ఒకరిద్దరినైనా ప్రోత్సహించి పత్రిక వార్షిక లేక జీవిత సభ్యత్వం చెల్లింపజేయండి. పత్రిక పది వేల సైన్యంతో సమానమని గమనించగలరు.

## బాబా సందేశం

అందరితో మంచిగా వుండు. నేను ఎల్లప్పుడూ నీకు తోడుగా వుంటా

**Be good to others and I am always with you.**

- మెహెర్‌బాబా


**గౌరవ సంపాదకులు**
మల్లాది కృష్ణానంద్
**99595-53218,**
**040-65553218**
**malladisukku@gmail.com**

**వ్యవస్థాపకులు:**
**దశిక ప్రసాదరావు**
**040-65699611**


## లోపలి పేజీలలో...


1. సంపాదకీయం 5
2. అవతారుని జన్మదినము 6-7
3. అవతారుని అమరతిథి 8-11
4. చైర్మన్, బాబా ట్రస్టు ప్రసంగం 12-15
5. మా మాటలు 16
6. అస్పృశ్యత నివారణకై అంబేద్కర్‌తో... 17-1
7. లార్డ్ మెహెర్ 20-26
8. మరాఠి సహవాస్ 27-31
9. అనంతమైన ప్రేమ ప్రయాణం 32-37
10. ప్రార్థనలు



**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218


### మనవి

**మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.**

Please visit : www.srimeherbaba.com

# జయ జయ జయ మెహెరుబాబా

-మం(తవాది (శీరామమూర్తి

జయ జయ జయ మెహెరుబాబా
జయ బాబా జయము జయము జయ॥

యుగ యుగాన నవతరించు
మాయా మానుష వేష జయ॥

నీ రూపమె రమణీయము
నీ నామమె స్మరణీయము
నీ వీక్షణె మాకు రక్ష
నీ బంధమె మా మోక్షము జయ॥

ఆవేదన లంతరించి
ఆనంద మ్మతిశయించు
పెనుతుఫాను నీ (పేమై
అభముతొలగు శుభముకలుగు జయ॥

అహంభావ మణగిపోవు
స్వార్ధము నిస్వార్ధమౌను
(పతి ఆత్మ పరమాత్మగ
ముజ్జగాలు మేలుకొనును జయ॥

జయము జయము నినుకొలిచిన
జయము జయము నినుపిలిచిన
నినుతలచిన నినువలచిన
జయము జయము జయము నిజము జయ॥

సంపాదకీయం

# మెహెరుడి కృప

.....ఏది ఏమైనప్పటికీ
అన్నింటికీ అవతారుని కృప అవసరం!!
అవతారుని కృప వుంటే అసాధ్యమనేది లేదు.
బాబా పరిధిలోకి ఎవరైనా ఎలా రాగల్గారు?
అవతారుని ఎడల వారికి గల ప్రేమ వల్ల కాదు.
ఈ విషయంలో బాబా ఏమన్నారో పరిశీలించండి!!
“మీరంటే నాకున్న ప్రేమ వల్లనే”
మీరు నా పరిధిలోకి వచ్చారని బాబా అన్నారు.
మీరు నా దగ్గరకు రావాలని బలీయమైన కోరిక,
గట్టి పట్టుదల వున్నా లాభం లేదన్నారు బాబా!!
అందుకు నా కృప కావాలి.
గుర్తుంచుకోండీ సంగతి!! అని బాబా పలుమార్లు హెచ్చరించారు.
మరి కృప ఎలా లభిస్తుందనే ప్రశ్నకూ బాబా జవాబిచ్చారు.
ఎదుటవార్ని విమర్శించ వద్దన్నారు.
చెవులు కొరికే పని అసలు చేయొద్దు.
ఎదుటివాళ్ళలోని మంచిని గుర్తించండన్నారు.
వాళ్ళ చెడు గుణాలపై దృష్టి సారించవద్దు.
ఇందుకోసం చాలా ఓపిక, సహనం అవసరం.
ఓర్మి, సహనం అలవరచుకోండి.
అందరి మంచినీ కోరుకోండి.
మీకెంత ఇబ్బంది కల్గినా, ఎదుటివారికి మంచి జరగాలని మనసారా ఆశించండి!
ఇలా మీరు నడుచుకోగల్గితే,
భగవంతుని కృపకు అర్హులవుతారని బాబా స్పష్టం చేశారు.
భగవంతుడు ప్రేమసాగరుడు.
తన ప్రేమకు అర్హులైన వారి కోసం గాలిస్తుంటాడు.
ఆయన గాలింపులో చిక్కుకున్నవారు ధన్యులు!!

❊

# ఫిబ్రవరి 25
# అవతారుని జన్మదినము

**-శ్రీ తాడిమేటి అక్బర్ కృష్ణ,** (8500-64-8842)



మెమెర్‌బాబా జన్మించారు అని మనం అంటున్నాం.. దేవుడైన మెహెర్‌బాబా మనందరి మాదిరిగా జన్మించినటువంటి వ్యక్తి కాదు. ఆయన అవతరించారు. ఆ కాలపు పంచ సద్గురువులు ఆ దివ్యాత్మను భువిపై అవతరింపజేశారు.
ఆ పంచసద్గురువులు సంప్రదాయబద్ధమయిన, మతపరమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్న, ఏ సంప్రదాయమూ లేనటువంటి, ఏ మతమునకు కట్టుబడనటువంటి ఆ దివ్యాత్మను భూమిపై అవతరింపజేసారు. భగవంతుడు జన్మలేనివాడుగా ఉంటూనే అనేక రూపాలలో ఆవిర్భవిస్తుంటాడు. మెహెర్‌బాబా ప్రప్రథమంగా జొరాష్టరుగా అవతరించిన దివ్యాత్మ. మరల శ్రీరామునిగా, శ్రీకృష్ణునిగా, బుద్ధ భగవానునిగా, ఆ తరువాత ఏసుక్రీస్తుగా, తదుపరి మహమ్మద్ ప్రవక్తగా అవతరించిన ఆ దివ్యాత్మయే మెహెర్‌బాబా. ఆయన యథార్థ స్వరూపాన్ని మహాత్ములే గుర్తిస్తారు.
**"బ్రహ్మదిత్ బ్రహ్మైవ భవతి".**

భగవంతుణ్ణి తెలుసుకున్నవాడు భగవంతుడే అవుతాడు. అతనికి జనన మరణాలుండవు.
అందుచేతనే బ్రహ్మాది దేవతలు కూడా ఈ భూలోకంలో ఋషులులాగా
ఉండాలనుకుంటారు. మానవునిగా పుట్టిన ప్రతివారు భగవంతుణ్ణి అన్వేషించాలి.
ధర్మ పరిరక్షణార్ధమై ప్రతి యుగంలోను భగవంతుడు అవతరించి సాధారణ మానవునివలె
జీవిస్తుంటాడు. మానవరూపంలోని భగవంతుడే అవతారుడు.
మానవులను తనంతవారిగా తీర్చిదిద్దడమే ఆయన అవతార కార్యక్రమం.
మనకు తెలిసిన రామ, కృష్ణులు, బుద్ధుడు, క్రీస్తు ప్రభువు, మహమ్మదు ప్రవక్త మానవ
రూపంలో వ్యక్తమయిన అవతారులే. ప్రస్తుతం వారి పేరిట మతాలు ఏర్పడ్డాయి.
అయితే మెహెర్‌బాబా ఏ మతాన్నీ, సంఘాన్నీ, వ్యవస్థనూ స్థాపించడానికి రాలేదన్నారు.
కొడిగట్టి పోయిన ధర్మజ్యోతిని పునరుద్ధరించి మేల్కొల్పడానికే వచ్చానన్నారు.
గత అవతారుల బోధనలను విస్మరించి, నేటి మానవులు మతం పేరిట సంఘర్షణలు
సలుపుతున్నారు. అందుచేత మెహెర్‌బాబా మౌనం వహించి, చేతి సంజ్ఞలతో,
హావభావ ప్రకటనలతో తన సత్య ప్రేమ సందేశాలను అందించారు.
ప్రేమ, సేవ, విశ్వమానవ సౌభ్రాతృత్వం బోధించారు.
బాబావారి అవతార కార్యక్రమంలో ముఖ్యమైనది మస్తుజనోద్ధరణ.
ఆధ్యాత్మిక మార్గమధ్యంలో దారి కోల్పోయిన భగవదున్మత్తులైన మస్తుల చైతన్యానికి
ఒక త్రోవను, మలుపును ఇచ్చారు. దైవీ ప్రేమను వ్యక్తం చేసి దివ్య జీవనం సలిపారు.
బాబా అద్భుతాలను, మహిమలను ప్రదర్శించ లేదు.
మానవులు మాయలో చిక్కుకొనకుండా ప్రేమ మార్గాన్ని సూచించారు.
తాను మేల్కొల్పడానికి, బోధించడానికి రాలేదన్నారు.
ప్రేమ, సేవ, నామస్మరణ, ధ్యానములను మేల్కొలుపునకు ఆలంబనగా ఇచ్చారు.
గత అవతారులు, మహాత్ములు ఎవరూ తెలియజేయని అపూర్వ రహస్యాలను
తన గ్రంథరాజములైన భగవద్వచనము, ప్రవచనములు, అనంత ప్రజ్ఞ, మానవాళికి
సందేశము వంటి గ్రంథాల ద్వారా తెలియజేసారు.
ప్రేమికుల హృదయాలలో ప్రేమ బీజాలు నాటి వారి దివ్యత్వాన్ని వెలికితీసి చూపించారు.
మీరందరూ ఎరుక లేని దేవుళ్ళే, మీ అనంత చైతన్యపు ఎరుక కలిగించి
మేల్కొల్పడానికి వచ్చానన్నారు. అట్టి ఎరుకతో కూడిన జ్ఞానమే,
అట్టి జ్ఞానానుభవాన్ని పొందడమే నిజమైన మేల్కొలుపు. అటువంటి జ్ఞానానుభవంలో
మనలను మేల్కొల్పే దేవదేవుడు మెహెర్‌బాబా. శరీర విరమణ తరువాత చైతన్య స్వరూపుడై
సర్వ సృష్టిలో వ్యాపించి మానవులందరనూ మేల్కొలుపుతున్నారు మన దివ్య ప్రియతముడు
మెహెర్‌బాబా. ఇది వారి యథార్ధ జననము.

***

# అవతారుని అమరతిథి



అవతారుని అమరతిథి అంగ రంగ వైభవంగా జరిగింది. మెహెర్ ప్రేమిక జనసందోహంతో మెహెరాబాద్ కిటకిటలాడింది. అమరతిథికి తెలుగువారు అధిక సంఖ్యలో హాజరయ్యారు. రమారమిన 40 వేల మంది అవతారుని దివ్య దర్శనం పొందారు. శ్రీకాకుళం నుండి నెల్లూరు దాకా, ఆదిలాబాద్ నుండి మహబూబ్‌నగర్ దాకా అన్నట్లు అన్ని జిల్లాల నుండి ఎందరో బాబా ప్రేమికులు అవతారుని అమరతిథికి విచ్చేశారు. ఐతే, ఆరోగ్య, ఆర్థిక, మరి ఇతర వ్యక్తిగత కారణాల రీత్యా రాలేకపోయినవారు ఎందరో ఉన్నారని ఓ అంచనా. అమరతిథికి హాజరుకాలేక పోయిన వారికి కోసం, మెహెరాబాద్‌లో అమరతిథి విశేషాలను పాఠలకు సంక్షిప్తంగా అందించాలని ప్రయత్నిస్తున్నాం. **దయచేసి పరిశీలించండి.**

అమరతిథి వేదికపై అవతారుడు చిన్ముద్రతో తన ప్రేమికులకు స్వాగతం పలికారు. అమరతిథి వేదికను కేవలం అవతారునికి, ఆయన సాంస్కృతిక కార్యక్రమాలకు మాత్రమే కేటాయించారు. కార్యక్రమ నిర్వాహక పెద్దలందరూ వేదికకు ఎడమవైపున వుండి కార్యక్రమాలు నిర్వహించారు. ట్రస్టు చైర్మన్ శ్రీ శ్రీధర్ కేల్కర్ బాబా ప్రేమికులనందరినీ సాదరంగా ఆహ్వానించారు. మెహెరాబాద్‌లో చేపదుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను తన ప్రసంగంలో వివరించారు.

## సాంస్కృతిక కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ

మెహెరాబాద్ వేదికపై ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పేలవంగా వున్నాయి. రసవత్తరంగా లేవు. సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటులో ట్రస్టు వారు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ఎవరెవరు ఏం పాడదల్చారో, దాన్ని ముందుగా స్క్రూటినీ నిర్వహించి, ఆపై అమరతిథి వేదికపై అవకాశం ఇస్తే బాగుంటుందని పలువురి సూచన. అవతారుని ప్రేమలో తరిస్తూ భక్తి గీతాలు ఆలాపించాలి. అందుకు విరుద్ధంగా వారికి తోచిన రీతిలో



పాడి తరిస్తున్నట్లుందని జనాభిప్రాయం. అన్నింటికంటే మిన్నగా జనవరి 31వ తేదీన అమరతిధి వేదికపై తెలుగువారెవరికీ పాడటానికి నిర్వాహకులు సరైన అవకాశమే ఇవ్వలేదని చెప్పాలి. ఒకరిద్దరికి ఆ అవకాశం ఇచ్చినా, కేవలం రెండు నిముషాల్లో ముగించాలని నిర్వాహకులు శ్రీ సంజయ్ థాడే షరతు విధించడంతో, వారిచ్చిన అవకాశాన్ని వారికిష్టమైనవారికే ఇవ్వవల్సిందిగా చెప్పి సున్నితంగా తిరస్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాల్ని ఆద్యంతం నిర్వహించిన శ్రీ సంజయ్ థాడేకు ఈ కార్యక్రమాల నిర్వహణపై సరైన అవగాహన, అనుభవం లేదని మరోమారు రుజువు చేసుకున్నారని పలువురు బాబా ప్రేమికులు స్పష్టం చేశారు. ఎంత చిన్ని గీతం పాడటానికైనా కనీస సమయం మూడు నుండి ఐదు నిముషాలు అవసరమౌతుంది. అదే విధంగా సాంప్రదాయ నృత ప్రదర్శన చేసేవారికి కూడా కనీస సమయం 5 నుండి 7 నిముషాలు అవసరమౌతుంది. శ్రీ సంజయ్ థాడే గారికి ఈ విషయం బోధపడలేదు. ఎంపిక చేసిన ప్రతి వానికి కేవలం రెండు నిముషాలు మాత్రం కేటాయించి, వారు పాడే పాటను అర్ధంతరంగా ముగించాలని ఒత్తిడి చేశారు. ఆహుతులికిది ఆశ్చర్యం కల్గించింది. ఇదే పద్ధతి రాబోయే అమరతిధిలో పునరావృతం కాకూడదని వారు కోరుతున్నారు. ఒక గీతం ఆలాపించడానికి కనీసం 5 నిముషాలు కే కేటాయించాలన్నది వారి చిన్ని కోరిక.



## అవతారుని ప్రవచనాలపై ప్రసంగం

జనవరి 30,31, ఫిబ్రవరి 1వ తేదీలలో అమరతిథి వేదికపై ఏర్పాటు చేస్తున్న పలు సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు, ఆ మూడ్రోజులలో కొంత సమయాన్ని అవతారుని ప్రవచనాలపై ప్రసంగం ఏర్పాటు చేస్తే బాగుంటుందని కొందరి సలహా.
నేటి రోజుల్లో  అమరతిథికి చాలామంది క్రొత్తవారు  మెహెరాబాద్‌కు వస్తున్నారు.
ఆ మాటకొస్తే, 1969 జనవరి 31 తర్వాత నుండి వచ్చేవారి సంఖ్యే అధికం.
వీరందరి సౌకర్యార్థం చక్కని అవతారుని ప్రవచన ప్రసంగాలు ఏర్పాటు ఉభయకుశలోపరి.
జనవరి31న మధ్యాహ్నం 12 గంటలకు మౌనం కంటే ముందు నిర్వహించిన బాబా ధున్ పలువురి బాబా ప్రేమికులను ఆకర్షించింది. 15 నిముషాల మౌన విరమణానంతరం కేవలం హిందీలో ప్రభుస్తుతి పఠనం, ఆ తర్వాత హిందీలో బాబాకు ఆరతితో కార్యక్రమాలను ముగించారు. పశ్చాత్తాప ప్రార్థన పఠనం కూడా చేపట్టలేదు. అలాగే, గత ఏడాదిలో మాదిరిగానే తెలుగు, హిందీ, మరాఠీ, పర్షియన్ ఇత్యాది భాషలలో ప్రార్థనలు, ఆరతులు ఇవ్వడానికి స్వస్తి పలికారు. ఈ ఏర్పాటు బాగుందని, విచ్చేసిన ప్రేమికులందరూ తమ హర్షం వ్యక్తం చేశారు. అన్నింటికంటే ప్రధానమైన జనవరి 31న బాబావారి దర్శనార్థం ఏర్పాటుచేసిన క్యూ విధానం ప్రశంశనీయం. ఎక్కడా ఎలాంటి తొక్కిసలాటలు

లేకుండా ప్రశాంతంగా అవతారుడిని దర్శించుకున్నారు. ఆ తర్వాత ఎవరి ఆనందం వారనుభవించారు. ఎవరెవరికి ఆయనేమిచ్చాడో మరి. వాలంటీర్లు కూడా చక్కని సేవలందించారు. కేరింతలు కొడ్తూ యువ ప్రేమిక స్వచ్ఛంద సేవకులు చాలామంది చక్కని సేవలందించారు.

## ఆంధ్రా రెస్టు హౌసు

చివరిగా, ఆంధ్రా రెస్టు హౌసు యాజమాన్యం సుమారు 500 మందికి పైగా బాబా ప్రేమికులకు భోజన, బస ఏర్పాటు చేశారు. ఎందరో వయస్సురీత్యా పెద్దవారు రెస్టు హౌసులో సేద తీరారు. వారందరికీ మెత్తని పరుపులతో కూడిన మంచాలు కేటాయించారు. అలాగే ఉచిత రవాణా సౌకర్యం కల్పించారు. శ్రీ వై. యస్ రావు గారి అడుగుజాడలలో, ఆయన ఇద్దరి కుమారులు విచ్చేసిన ప్రతి ప్రేమికునికి పేరు పేరునా బస ఏర్పాటు చేశారు. వీరికి శ్రీ బ్రహ్మానందం, వర్ని బాబా సెంటర్ బాబా ప్రేమికులు శ్రీ చిన్నారి బృందం తగిన సహాయం అందించారు. తీవ్ర నీటి ఎద్దడి వున్నా ఆంధ్రా రెస్టు హౌసులో బస చేసిన వారికి ఎలాంటి అసౌకర్యం తెలియని రీతిలో రెస్టు హౌసు యాజమాన్యం తీసుకున్న జాగ్రత్తలు బహుదా ప్రశంసనీయం. దిగువ మెహెరాబాద్‌లో బాబా చిత్రపటాలు, క్యాలెండర్లు, క్యాసెట్లు, పాటల సిడిలు, బ్యాడ్జీలతో ఎగ్జిబిషన్ పలువుర్ని ఆకర్షించింది. చివరిగా, మెహెరాబాద్ పరిసరాలలో రియల్ ఎస్టేట్ ఫ్లెక్సీలు ప్రధాన కూడళ్ళలో కనిపించాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా బాగా పుంజుకుంది.

# మచిలీపట్నం బాబా సెంటర్

అవతార్ మెహెర్‌బాబావారి 122వ జన్మదినోత్సవ కార్యక్రమములు01.01.2016 నుండి 25.02.2016 వరకు జరుపుతున్నట్లు స్థానిక సెంటర్ ప్రేమికులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి నెల 12వ తారీఖున సాయంత్రం అవతార్ మెహెర్‌బాబా సెంటర్‌లో 'ధుని' కార్యక్రమము జరుపుతున్నటట్లు, స్థానిక మహిళా బాబా ప్రేమికులు ప్రతి శుక్రవారం సా. 6 నుండి 7 వరకు, మెహెర్ విల్లా, గొడుగుపేట, మచిలీపట్నంలో, ప్రతి ఆదివారం సా.7 నుండి 8 వరకు అవతార్ మెహెర్‌బాబా సెంటర్, పోర్టురోడ్, మచిలీపట్నంలో సత్సంగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి శ్రీ గుడివాడ రామచంద్రరావు తెలిపారు.

మరిన్ని వివరాలకు ఫోన్: 9885156264, 9848769498,9295356930 లను సంప్రదించగలరు.

# చైర్మన్, బాబా ట్రస్టు ప్రసంగం



**ట్రస్టు చైర్మన్, శ్రీ శ్రీధర్ కేల్కర్ అవతారుని అమరతిథికి విచ్చేసిన ప్రేమికులను స్వాగతిస్తూ ఇంగ్లీషులో ప్రసంగించారు. అనంతరం, వారి ప్రసంగ సారాంశాన్ని శ్రీ బాలగోపాల మెహెర్ ఈసా, చెన్నై, తనదైన శైలిలో తెలుగులో, స్వేచ్ఛానువాదంతో చదివి వినిపించారు. ఆ ప్రసంగం పాఠం పరిశీలించగలరు.**

**ప్రియతమ బాబా ప్రేమికులందరికీ జైబాబా!**

అవతార్ మెహెర్‌బాబా ట్రస్టు యొక్క బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ తరఫున, ఈ ట్రస్ట్ ద్వారా నిస్వార్ధ సేవలందిస్తున్నవారందరి తరఫున, అమరతిథికి విచ్చేసిన బాబా ప్రేమికులందరికీ స్వాగతం, సుస్వాగతం!! 93 సంవత్సరాల క్రితం అవతార్ మెహెర్‌బాబా ఒక ఆశ్రమం నెలకొల్పాలని తలంచారు. ఆ ఆశ్రమం అహ్మద్‌నగర్ పట్టణానికి మరీ దగ్గరగాను కాక, దూరంగాను కాకుండా ఉండాలని భావించారు. ఆ ఆశ్రమం ఆయనకూ, ఆయన శిష్యులకు నివాసయోగ్యమైనదిగా ఉండాలనుకున్నారు. ఆ ప్రాంతంలో నీటి సౌలభ్యం ఉండాలని భావించారు. ప్రస్తుతం మనం వున్న ఈ మెహెరాబాద్‌లో ఆనాడు మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటీష్‌వారి సైనికస్థావరం ఉండేది. యుద్ధానంతరం ఈ భూమిని బ్రిటీష్ ప్రభుత్వం వేలం వేయగా అహ్మద్‌నగర్‌కు చెందిన ఖాన్ బహద్దూర్ ఖైఖుస్రూ ఇరానీ కొనుగోలు చేశారు. 1923 మే 4న మెహెర్‌బాబా తన శిష్యమండలితో ఇక్కడకు తొలిసారిగా వచ్చారు. అప్పుడు ఇక్కడ ఒక బావి, ఓ చిన్న వాటర్ రిజర్వాయర్, కొన్ని శిథిలమైన భవనాలు ఉన్నాయి. మెహెర్‌బాబా భక్తురాలైన ఖైఖుస్రూ ఇరానీ గారి భార్య శ్రీమతి గుల్‌మాయి ఈ ప్రాంతాన్ని మెహెర్‌బాబాకు ఆయన శిష్యమండలికి బహుకరించారు. బాబా శిష్యమండలి ఎంతో శారీరక శ్రమకోడ్చి శిథిలావస్థలో ఉన్న ఆ భవనాలకు మరమ్మత్తులు చేసి నివాసయోగ్యం గావించారు. ఈ ప్రాంతానికి బాబా **'మెహెరాబాద్'** అని నామకరణం చేశారు. కాలక్రమేణా ఈ ఆశ్రమంలో అనేకమంది వచ్చి చేరారు. ఆ దరిమిలా, ఇక్కడ ఒక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశారు. చెంతనున్న పల్లె పిల్లలకు ఓ పాఠశాల ప్రారంభించారు.

ఒక సమయములో ఈ ఆశ్రమంలో సుమారు 500 మంది దాకా ఉన్నారు.
వాటర్ రిజర్వాయర్‌కి గుమ్మాలు తలుపులు బిగించి దాన్ని ఓ ఇల్లులాగా మార్చారు.
తదుపరి దానిపై మరో అంతస్థును కూడా వేశారు.
ఈరోజు మనమంతా మన ప్రియతమ బాబాకు ప్రణమిల్లే ఈ పవిత్ర సమాధి
1938లోనే బాబా సూచనల మేరకు నిర్మించారు.
సమాధి లోపలి గోడలపై చిత్రాలు కూడా బాబా సూచనల ఆధారంగా వేసినవే.
బాబా తన భౌతిక కాయాన్ని విడిచిన పిమ్మట ఈ పవిత్ర సమాధిలో ఖననము
చేయవలసినదిగా బాబా తన మండలిని ఆదేశించారు.
ఈ మెహెరాబాద్ ప్రపంచానికే ఒక పుణ్యక్షేత్రమై నిలుస్తుందని
1954లో ప్రియతమ బాబా సెలవిచ్చారు. ఈ రోజున అది నిజమవ్వటము
మన కనులారా చూస్తూనే ఉన్నాము. ఇక్కడికి 80 దేశాల నుండి ప్రేమికులు విచ్చేస్తున్నారు.
ఈ రోజు మన మధ్యన 19 దేశాల నుండి బాబా ప్రేమికులు విచ్చేశారు.
ఈ మెహెరాబాద్ మరియు ఈ పవిత్ర సమాధి నిర్వహణ నిమిత్తము 1959లో
ప్రియతమ బాబా ఒక ట్రస్టు ఏర్పాటు చేశారు. ఇక్కడికి విచ్చేయు బాబా ప్రేమికులకు
సౌకర్యములు ఏర్పాటు చేయుట మరియు ధార్మిక సేవా కార్యక్రమములు
చేపట్టవలెనని ఈ ట్రస్టు దస్తావేజులో బాబా నందు సూచించారు.
ఆ మేరకు ప్రియతమ బాబా శరీర విరమణ అయిన 1969 జనవరి 31వ తేదీ నుండి
ఈ ట్రస్ట్ కార్యక్రమాలు ప్రారంభమైయ్యాయి.
కొన్ని సంవత్సరాలుగా ఇక్కడకు విచ్చేసే బాబా ప్రేమికుల కోసం ఎన్నో సదుపాయాలు,
అభివృద్ధి కార్యక్రమాలు అమలుజరుగుతున్నాయి. చుట్టుప్రక్కల గల అనేకమంది
పల్లె పిల్లలకు ఆంగ్ల భాషా మాధ్యమంగా ఒక ఉన్నత పాఠశాల నెలకొల్పడమైంది.
విద్యార్థుల తల్లితండ్రుల నుండి నామమాత్రముగ పాఠశాల ఫీజులు వసూలు చేస్తూ,
చక్కటి విద్య అందజేస్తున్నారు. మంచి ఆట స్థలం, దూర ప్రాంతాల నుండి
విద్యార్థులను స్కూలుకు తీసుకురావడానికి తగిన బస్సు సదుపాయము ఏర్పాటు
చేయడమైంది. నేడు పాఠశాలలో 800 పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు.
ఈ ట్రస్ట్ ద్వారా స్థానిక పేద ప్రజలకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు,
మందులు పంపిణీ, మాతా శిశు సంరక్షణ సేవలు, దంత, దృష్టి సంబంధమైన
రుగ్మతలకు ఉచిత వైద్య సదుపాయలు అందజేస్తున్నారు.
స్థానిక మెహెర్ ఆసుపత్రి ద్వారా రోజుకి రమారమిన 200 మందికి ఉచిత వైద్య
ఆరోగ్య సేవలందుతున్నాయి. పేదలకు ఉచితంగా కంటి పరీక్షల నిర్వహణ,
శుక్లాలతో బాధపడేవారికి ఆపరేషన్లు, కళ్ళజోడుల పంపిణీ కూడా చేస్తున్నారు.
బాబా ప్రేమికులు స్వచ్ఛందంగా ఇస్తున్న విరాళాలపై ఆధారపడి ఈ ట్రస్టను

నిర్వహిస్తున్నారు. ఇంకా ఎన్నో నిర్మాణ కార్యక్రమాలు చేపట్టవల్సివుంది.
కానీ, అందుకు తగిన నిధులు కావల్సివుంటుంది.
ఈ పవిత్ర సమాధి దగ్గర విరాళాలు సేకరించేందుకు హుండీలు లేవు.
అందుచేత ఈ ట్రస్ట్‌కి విరాళాల అవసరము లేదేమో అనే అభిప్రాయము కలుగవచ్చును.
మన ప్రభువు తనకు తానుగా ఏర్పాటు చేసిన ఈ ట్రస్ట్ కేవలం విరాళాల మీదే ఆధారపడి నడుస్తోంది. ఇక్కడ ఉన్న సదుపాయములు కొనసాగించేందుకు మరియు అనేక అభివృద్ధి కార్యక్రమాలు - ధర్మశాలల నిర్మాణం, స్థానిక పాఠశాల విస్తరణ, సమాధి ప్రాంగణం నుండి వెళ్ళేదారిలో వున్న రైలు పట్టాల దిగువ నడచి వెళ్ళేందుకు సరైన మార్గ నిర్మాణం, ఇత్యాది కార్యక్రమాలన్నింటికీ నిధుల కొరత ఎంతో ఉంది. దిగువ మెహెరాబాద్‌లోనూ, న్యూ సైట్ వద్ద, న్యూ ఎడ్యుకేషన్ సైట్ వద్ద బాబా ప్రేమికుల నుండి విరాళములు అందుకునేందుకు వీలుగా, విరాళాల సేకరణ కేంద్రములు ఏర్పాటు చేయడమైంది. అక్కడ మీరు విరాళములు అందజేసి తక్షణమే రసీదును కూడా పొందవచ్చును.
ఈ విరాళములపై ఆదాయపు పన్ను మినహాయింపు ఉంది.
ఇతర రోజులలో బాబా ట్రస్ట్‌కి బ్యాంకు చెక్కు లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా, మనియార్డర్ ద్వారా గాని విరాళాలు పంపవచ్చును.
మన దేశస్థులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా విరాళములు ఆన్‌లైన్‌లో అందజేయవచ్చు. దీనికి సంబంధిత వివరాలు ట్రస్ట్ వైబ్‌సైట్‌లో ఉన్నాయి.
మనం మౌనము వహించే సమయము ఆసన్నమౌతోంది.
1925 జూలై 10న ప్రియతమ బాబా ఇక్కడే మెహెరాబాద్‌లో తన మౌనము ప్రారంభించి భౌతిక శరీరము విడిచే వరకు మౌనముగానే ఉన్నారను విషయాన్ని జ్ఞాపకము ఉంచుకోండి. మెహెర్‌బాబా ఇచ్చిన విశ్వ సందేశములో ఇలా అన్నారు.
“నేను మేల్కొపుటకే గాని బోధించుటకు రాలేదు.
అందుచేత నేను ఎలాంటి నిబంధనలనూ విధించటములేదని గ్రహించండి.
అనాదిగా నేను నియమ నిబంధనలు విధించాను,
కాని వాటిని మానవాళి విస్మరించింది. దేవుని మాటలకనుగుణంగా జీవించలేని మానవుని అశక్తత వలన అవతారని బోధనలు హాస్యాస్పదమయ్యాయి.
తాను బోధించిన కరుణను ఆచరించుటకు బదులు మతము పేరిట,
దేవుని పేర యుద్ధాలు చేశాడు.
దేవుని మాటల యందు నమ్రతతో, పవిత్రతతో, యదార్థముగ జీవించుటకు బదులు ద్వేషము, దురాశ మరియు హింసలకు తావిచ్చాడు.
భగవంతుడు నిర్దేశించిన నియమ నిబంధనలను మానవుడు పెడచెవిన పెట్టినందుకు

ఈ అవతారములో నేను మౌనాన్ని వహించాను” అని బాబా ప్రకటించారు.
ప్రియతమ బాబా మౌనంగా ఉన్నప్పటికీ, బాబా తన సందేశాలను పలకపై వ్రాసి, తదుపరి అక్షర ఫలకము ఉపయోగించి చివరకు తనదైన సంజ్ఞా సంకేత భాష ద్వారాను తెలియజేసారు. ఇట్టి సందేశాలను క్రోడీకరించి బాబా పర్యవేక్షణలో ఆయన శిష్యులు భగవద్వచనము, ప్రవచనములు వంటి పుస్తకాలను గ్రంథస్తము చేశారు.
1969 జనవరి 31న ప్రియతమ అవతార్ మెహెర్‌బాబా మన హృదయాలలో శాశ్వతముగ నివసించేందుకు తన భౌతిక దేహాన్ని విడిచిపెట్టారు.
అప్పటి నుండి ఆ రోజుని అమరతిథి ఉత్సవముగ జరుపుకొంటూ ఆయన స్మరణలో ఈ పవిత్ర సమాధి ముందు ప్రణమిల్లుతున్నాము.
ఈ రోజు 47వ అమరతిథి జరుపుకొంటున్నాము.
ఈ రోజు ఇక్కడకు రాలేని అనేక వేల మంది ఆయన స్మరణలో గడుపుతారు.
ప్రపంచములో ఎవరు ఎక్కడ ఉన్నప్పటికీ ఈ అమరతిథి కార్యక్రమాన్ని కంప్యూటర్ల అంతర్జాలము ద్వారా చూడగలగడం మన అదృష్టం.
ప్రియతమ బాబా ఇలా అన్నారు.
**“నేను ఎప్పుడూ రాను, ఎప్పుడూ నిష్క్రమించను, నేను ఎప్పుడూ ఉన్నాను”.**
ఆయన మన హృదయాలలో ఎప్పుడూ ఉన్నారు.
ఈ అమరతిథి కార్యక్రమంలో అతి ముఖ్యమైన అంశం –మధ్యాహ్నం 12 గంటల నుండి 15 నిముషాల పాటు మనందరం మౌనం పాటించడం, తదుపరి ప్రార్థన, హారతులు. ప్రియతమ బాబా మన హృదయాలలో శాశ్వతముగ నిలచి ఉండేందుకు గాను 1969 జనవరి 31న బాబా భౌతికకాయాన్ని విడిచిన మహా ప్రస్థానాన్ని జ్ఞాపకము చేసుకుంటూ ఈ మౌనాన్ని పాటిస్తున్నాము.
ఈ మౌనం పాటించే సమయం ఆసన్నమవుతున్నందున అవతారుని పవిత్ర సమాధికి చేరువగా మన అందరి మనస్సులను, హృదయాలను దైవీ మానవుడైన ఆయనపై మళ్ళించుదాము.
**‘అవతార్ మెహెర్ బాబాకి జై!”**

# కొంపెల్లవారి వివాహము

శ్రీ కొంపెల్ల పరమేశ్వరరావు, శ్రీమతి రమామణి దంపతుల పుత్రుడు చి॥ శ్రీమెహెర్ వివాహము చి॥ల॥సౌ॥ వరప్రియాంకతో 17.02.2016 బుధవారం రాత్రి గం. 7.41 ని.లకు శ్రీ లక్ష్మీ శ్రీనివాస ఫంక్షన్ హాల్, సింహద్వారం రోడ్, దత్త మందిరం దగ్గర, కొత్త బ్రిడ్జి రోడ్, శ్రీకాకుళంలో జరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు.

# జి. సిగడాం బాబా కేంద్రం

శ్రీకాకుళం జిల్లా, జి. సిగడాం అవతార్ మెహెర్ బాబా కేంద్రంవారు స్థానిక మెహెర్‌బాబా మందిరంలో అవతార్ మెహెర్‌బాబావారి 47వ అమరతిథి కార్యక్రమాన్ని బాబా ప్రేమికులంతా ఉ. 9.30 నుండి 12.30 వరకు సంకీర్తనా కార్యక్రమాలు ఘనంగా జరుపుకున్నారు. అమరతిథి విశిష్టత, సత్యప్రేమ సందేశాలపైన ఉపన్యసించారు. ఈ సందర్భంగా 12 గం.ల నుండి 12.15 ని.ల వరకు మౌనం పాటించారు. సుమారు 75 మంది ప్రేమికులు హాజరయ్యారు.
నూతన సంవత్సరం మకర సంక్రాంతినాడు అనగా 15.01.2016వ తేదీన సెంటరు కార్యదర్శి సిరుగుడి గోవిందరావు బ్రదర్స్‌వారి ఆర్థిక సహాయంతో 55 మంది వృద్ధులకు దుప్పట్లు, బాబావారి చిత్రపటములు పంపిణీ చేయడం జరిగిందని డి.ఆర్‌కె. గోపాలరావు, అధ్యక్షులు, ఒక ప్రకటనలో తెలిపారు.

# తాడేపల్లి గూడెం బాబా కేంద్రం

తాడేపల్లిగూడెం బాబా కేంద్రంలో ప్రియతముని 122వ జన్మదినోత్సవ ప్రత్యేక కార్యక్రమములు జనవరి 20వ తేదీన ప్రారంభమై, ప్రతి రోజు వివిధ ప్రేమికులచేత వైభవంగా జరుగుచున్నవి.

**బాబా 47వ అమరతిథి:**

31.01.2016 ఆదివారం, బాబా కేంద్రము నుండి ప్రియతమ బాబా 47వ అమరతిథి కార్యక్రమము ఉ. 9 గం.లకు ధుని ప్రజ్వలన, (శ్రీ గొల్లపూడి జగన్మోహనరావు, శ్రీమతి ప్రభావతి దంపతులతో ప్రారంభించి మధ్యాహ్నం 1 గం. వరకు అత్యంత ప్రేమతో వైభవంగా జరిగినది. సుమారు 300 మంది బాబా ప్రేమికులు ప్రియతమ బాబా దర్శనం చేసుకున్నారు. అవతారుని అనంత వ్యధ మరియు బాబా నిర్యాణ సమయ సన్నివేశాలతో కేంద్ర అధ్యక్షులు డా॥ వై. విజయసారధి చేసిన ప్రసంగాన్ని ఆహ్వానితులు శ్రద్ధగా విని, బాబాకి వారి హృదయాలలో ధన్యవాదాలు తెలియజేసుకున్నారు. మౌనం, ప్రార్థనలు, హారతితో కార్యక్రమం ముగిసింది.

## మోటారు సైకిల్‌పై మెహెరాబాద్‌కు

శ్రీకాకుళం నుండి ఓ ఆరుగురు యువ బాబా ప్రేమికులు 2016 ఏప్రిల్ 9న మోటారు సైకిల్‌పై బయల్దేరి మెహెరాబాద్‌కు వెళ్తున్నట్లు పివి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అస్పృశ్యత నివారణకై అంబేద్కర్‌తో

## 1932 సెప్టెంబరు 13, ముంబాయి

భారత స్వాతంత్ర్య సంగ్రామం ఉధృతంగా వున్న రోజులవి.
మరోప్రక్క మన దేశంలో స్వపరిపాలన ఏర్పాటు విషయంలో భారతీయులందరికీ ఒకే ఓటు హక్కు ఉండాలా? లేక అస్పృశ్యులైన బలహీనవర్గాల వారికి ప్రత్యేక ఓటు హక్కు కల్పించాలా? అనే అంశంపై దేశంలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. బడుగు వర్గాల వారికి ప్రత్యేకంగా కాకుండా, దేశ ప్రజలందరితో కలిసి ఉమ్మడి ఓటు హక్కు కల్పించాలని మెహెర్‌బాబా అభిప్రాయం. గాంధీజీ కూడా ఇదే విధంగా అభిప్రాయపడ్డారు. అంతేకాదు, ఈ అంశంపై మెహెర్‌బాబా మహాత్మాగాంధీతో విస్తృత చర్చలు జరిపారు. గాంధీజీకి బాబా అనేక లేఖలు కూడా రాశారు. ఈ విషయమై, మెహెర్‌బాబాను డా॥ అంబేద్కర్‌తో ఒకసారి చర్చించమని గాంధీజీ సూచించారు. అలా 1932 సెప్టెంబరు 13న ముంబాయిలో మెహెర్‌బాబా డా॥ అంబేద్కర్ ఇద్దరూ సమావేశమయ్యారు. మెహెర్‌బాబా డా॥ అంబేద్కర్‌ల సంభాషణ లార్డ్ మెహెర్‌లో (మెహెర్ ప్రభు, న్యూ ఎడిషన్) పే. 1251లో సవివరంగా ప్రచురించారు. ఇదొక అరుదైన సమాచారం. ఆసాంతం చదివి మీ అభిప్రాయాన్ని తెలియజేయగలరు.

***

ఆ రోజుల్లో బాబా ప్రేమికుడైన నీలూ బొంబాయి మెడికల్ కాలేజీలో చదువుకుంటున్నాడు. మెహెర్‌బాబా నీలూ ద్వారా డా॥ అంబేద్కర్‌కు సెప్టెంబరు 12న కబురు పంపారు. అంబేద్కర్ వెంటనే బాబాను ఆ మర్నాడు సాయంత్రం 7 గంటలకు కలవడానికి ఒప్పుకున్నాడు. అప్పట్లో బాబా నాసిక్‌లో వున్నారు.
సెప్టెంబరు 13న బాబా నాసిక్ నుండి బొంబాయి వెళ్ళి అంబేద్కర్‌ను కలిసారు. వారిరువురి మధ్య జరిగిన సంభాషణ ఇలా ఉంది.
నిన్ను కలవడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు బాబా. చాలాకాలంగా నిన్ను కలవాలనుకుంటున్నానన్నారు.
నేను కూడా మిమ్ముల్ని కలవాలని చాలాకాలంగా ఎదురు చూస్తున్నాను. కాని వీలు చిక్కలేదన్నాడు డా. అంబేద్కర్.
అంటరానితనం నిర్మూలన విషయమై నా అభిప్రాయం, ఆపై ఈ విషయమై మీరేం చేయాలని నేను కోరుకుంటున్నానో చెప్పదల్చానన్నారు.
ఐతే ఒక్కమాట!!
దేశ రాజకీయాలతో నాకెలాంటి సంబంధమూ లేదు.

ఈ విషయంలో నా జోక్యానికి రెండే కారణాలున్నాయన్నారు. 1) ఆధ్యాత్మిక పరమైనవి 2) బడుగువర్గాల ఉన్నతిపట్ల నా ఆవేదన మరియు శ్రద్ధ ప్రధాన కారణం అన్నారు. నేను మెహెరాబాద్‌లో ఉండే రోజుల్లో అంటే 1920వ దశకంలోనే అస్పృశ్యతా నివారణకై, రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేకుండా, నేనెంతో చేశాను. నా ఆశ్రమంలో బ్రాహ్మణ పిల్లలను, అస్పృశ్యుల పిల్లలు కలిసిమెలిసి తిరిగేలా, భోజన సమయంలో అందరూ కల్సి కూర్చుని తినేలా ఏర్పాటు చేశాను. అంతేకాదు, నా ఆశ్రమంలో బ్రాహ్మణులతో ఆస్పృశ్యుల పిల్లలకు స్నానాలు చేయించాను.
అట్టడుగు వర్గాల అభ్యుదయం ప్రధానమైన విషయం.
ఇందుకు నేనెంతో ప్రాధాన్యత ఇస్తాను.
ఈ విషయంలో నీవు చేస్తున్న అపారమైన కృషి గురించి నాకు తెలుసు.
బలహీనవర్గాలవారందరి తరఫున నేను నిన్ను అభినందిస్తున్నాను.
ప్రస్తుత ప్రధాన చర్చనీయాంశం ఏమంటే, మన దేశంలో స్వపరిపాలన ఏర్పాటు విషయంలో భారతీయులందరికీ ఒకే ఓటు హక్కు ఉండాలా? లేక అస్పృశ్యులైన బలహీనవర్గాల వారికి ప్రత్యేక ఓటు హక్కు కల్పించాలా? అన్నది ప్రధానాంశం. ఇది చాలా సున్నిత సమస్య. అస్పృశ్యతా నివారణ కోరుకునేవారందరికీ ఇది చక్కని శుభసమయం. బలహీన వర్గాలవారి ఉన్నతి ఆశించే వారికి ఇది ఉత్తమోత్తమ అవకాశం. ఈ అవకాశాన్ని సద్వినియెగపరచుకోవాలి.
వేడిగా వున్నప్పుడే ఇనుపముక్కను గట్టిగా కొట్టాలి అనేది ఓ నానుడి.
బలహీనవర్గాల వారికి వీలైనంత మేర సహాయపడేందుకు ఇది ఒక సువర్ణవకాశం.
ఈ విషయంలో నా సలహా ఏమంటే భారతీయులందరికీ ఉమ్మడి ఓటు హక్కు ఉండాలనే ప్రతిపాదనతో మీరూ అంగీకరించండి.
తద్వారా, ఓటర్ల జాబితాలో అందరితో కలిసి బడుగువర్గాలవారి పేర్లు వుంటాయి.
ఐతే, బలహీనవర్గాలకు కొన్ని సీట్లు రిజర్వేషను చేయాల్సివుంటుంది.
ఆ విషయాలు మహాత్మా గాంధీ, తదితర నాయకులతో సంప్రదించి ఖరారు చేసుకోవచ్చు.
నేను ఇటీవల గాంధీతో ఈ విషయాలను క్షుణ్ణంగా చర్చించాను.
బడుగు వర్గాల వారికి ప్రత్యేకంగా కాకుండా, దేశ ప్రజలందరితో కలిసి ఉమ్మడి ఓటు హక్కు కల్పించాలని గాంధీజీ కూడా అభిప్రాయపడ్డారు.
అలాగే ఈ అభిప్రాయాలను మీతో, మరి ఇతర బలహీనవర్గాలవారి నాయకులందరూ అంగీకరించేలా చర్చించమని గాంధీజీ నాకు సూచించారు.
అంతేకాదు, ఈ ప్రతిపాదనకు మీరు కనుక ఒప్పుకుంటే, గాంధీజీ మిమ్ముల్ని, ఇతర నాయకులను స్వయంగా కలుసుకుంటానని నాకు చెప్పారు.
అలాగే, అస్పృశులకు న్యాయం జరిగేలా ఇతర రాజకీయ పెద్దలను ఒప్పించే బాధ్యత

కూడా తాను చేపడతానన్నారు. గాంధీజీ ప్రతిపాదనతో అంగీకరించమని, ఆయనకు సహకరించమని నేను కోరుతున్నాను. ఇందుకు మరికొన్ని కారణాలు కూడా వున్నాయి.
బలహీనవర్గాలవారికి ప్రత్యేక ఓటు హక్కు గనుక కల్పిస్తే,
హిందువులు - బలహీనవర్గాల నడుమ శాశ్వతంగా తరచు తగాదాలు వస్తుంటాయి.
అలాగే, బలహీనవర్గాలు సమాజంలో ఒక ప్రత్యేక వర్గంగా, అస్పృశ్యులుగా శాశ్వతంగా మిగిలిపోతారు. ఇది మనమెవ్వరం కోరుకోవడం లేదు కదా!!
అస్పృశ్యత అనే పదం కూకటి వ్రేళ్ళతో సమూలంగా తొలిగించాలి.
సమాజంలోని అన్ని వర్గాలవారు ఒక్కటవ్వాలి. ఇది సరైన సమయం.
కాబట్టి మీ మిత్రులందరికీ చెప్పండి. అందరూ ఉమ్మడి ఓటు హక్కు ప్రతిపాదనకు అంగీకరించండి. గాంధీజీతో సహకరించండి. గాంధీజీ ప్రతిపాదనను సమర్థించండి.
బలహీనవర్గాల వారి హక్కుల పరిరక్షణకు, ప్రభుత్వంతో పోరాడతానని గాంధీజీ నాకు హామీ ఇచ్చారు. గాంధీజీ నిజాయితీపరుడు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటాడు.
గాంధీజీపై అన్ని వర్గాలవారికి విశ్వాసం ఉంది.
అస్పృశ్యతా నివారణ, బలహీనవర్గాలవారి ఉన్నతి, నేను మనసారా కోరుకుంటున్నాను.
కాబట్టి, నా ఆంతరంగిక ఆధ్యాత్మిక సహాయం మీకు ఎల్లప్పుడూ ఉంటుంది.
బాబా చెప్పినదంతా అంబేద్కర్ శ్రద్ధగా ఆలకించాడు. ఆ పిదప జవాబుగా,
బాబా చెప్పిన విషయం అర్థమయ్యిందన్నాడు.
బాబా చెప్పిన అన్ని విషయాలను అంగీకరిస్తున్నాని అన్నాడు.
బాబా చెప్పినట్లు చేయడానికి సిద్ధంగా వున్నానని చెప్పాడు.
ఐతే, ఈ ప్రతిపాదనపై తాను ఒక్కడినే ఎలాంటి చర్య తీసుకోలేనన్నాడు.
తన పార్టీ నాయకులందరితో చర్చించి, తగిన నిర్ణయం తీసుకోవల్సివుంటుందన్నాడు.
ఐతే, అందరూ అంగీకరిస్తారో లేదో? అనుమానం వ్యక్తం చేస్తూ, తన వంతుగా తప్పక ప్రయత్నిస్తానని అంబేద్కర్ అన్నారు.
నీ మిత్రులను ఒప్పించగలవు. ఆంతరికంగా నేను సహాయం చేస్తానన్నారు బాబా.
తాను చెప్పిన విషయాలన్నింటినీ గుర్తుంచుకోమన్నారు బాబా.
తప్పక ప్రయత్నిస్తానని మరోమారు అంబేద్కర్ మౌఖికంగా హామీ ఇచ్చారు.
ఈ ప్రతిపాదన ఫలప్రదమైతే మీ ప్రజలందరికీ మీరు ఎనలేని సేవ చేసిన వారౌతారన్నారు బాబా. ఆ దరిమిలా, బాబా నాసిక్ బయల్దేరారు.
అనంతరం, అంబేద్కర్ తన మిత్ర రాజకీయ ప్రతినిధులతో సంప్రదించాడు.
అందరూ ఉమ్మడి ఓటు హక్కుకు అంగీకరించారు.
**ఆ ఫలాలనే నేడు మనందం అనుభవిస్తున్నాం కదండీ!!**

***



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్,
వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్,
న్యూఢిల్లీ

**గత సంచికలో ....బాబావారు ఇండియాకి తిరిగివచ్చాక చానాళ్ళకి ఓ రోజున ఛాన్జీ బొంబాయిలోని బ్రిటీషు దౌత్యవేత్త ఆఫీసుకు వెళ్ళాడు. మండలి వ్యక్తి ఒకరు విదేశం వెడుతున్నాడు. అతనికి పాస్‌పోర్టు కావాల్సి వచ్చింది. పాస్‌పోర్టు, వీసాల విషయంలో రాటుతేలాడని ఈపని ఛాన్జీకి అప్పగించారు. ఛాన్జీని చూస్తూనే అక్కడి అధికారి గుర్తుపట్టాడు. ..ఇకపై చదవండి!!**

. . . . .

**దౌత్య అధికారి:** మీ గురువు పరిష్యా నుంచి తిరిగి వచ్చారా?

**ఛాన్జీ:** ఆ! ఎప్పుడో! మా గురువు గారు ఇండియా ఎప్పుడో వచ్చారు. చాలా నెలలయింది అప్పుడే.

**దౌత్య అధికారి:** అంటే మీ పెద్దాయన సంతకం పెడ్తున్నాడా ఇప్పుడు

**ఛాన్జీ:** అబ్బే! అదేం లేదు, ఎప్పటిలానే ఇప్పుడు మా గురువుగారు సంతకం పెట్టడం లేదు. సంతకం పెట్టనన్నది ఆయన నియమం.

**దౌత్య అధికారి:** మరి అయితే ఇండియాకి ఎలా తిరిగి వచ్చారు. వీసా లేకుండా రాలేరు కదా! వీసా లేకుండా రావటం అసాధ్యమే?

**ఛాన్జీ:** మా గురువు సద్గురువు. అసాధ్యమంటూ ఏదీ వుండదు సద్గురువులకి.

**దౌత్య అధికారి:** ఓ! అలాగా! ఇంతకీ మీ గురువు ఏ రేవులో ఎక్కారు ఓడ. ఏ పరిష్యా రేవు నుండి ఓడ ఎక్కారు.

**ఛాన్జీ:** మా గురువు ఓడలో రాలేదు. మేమంతా రైల్లో వచ్చాము. దుజ్‌దాబ్ దగ్గర సరిహద్దు దాటాము.

**దౌత్య అధికారి:** నిజంగా! ఇలా అయితే నమ్మక తప్పదయ్యా! మీ పెద్దాయన గొప్పవాడని. మీ గురువు మామూలు గురువు కాదు సద్గురువు అనిపిస్తోంది. ఈ అధికారికి తెలుసు. మన వాళ్ళ కోసం బాబావారు చేస్తున్న పని తెలుసు అతనికి. ఉన్నత జీవిత విలువల గురించి బాబావారి ఉవాచ విన్నాడు. ఆధ్యాత్మికత గురించి పెద్దగా

అవగాహన లేదు కానీ, ఈ వీసా సంఘటనతో బాబావారు ఓ గొప్ప వ్యక్తి అని రూఢీ అయింది. బాబావారు సామాన్యుడు కాదు.

గొప్ప శక్తి ఉందనిపించింది అతనికి.

దుజ్‌దాబ్‌లో రైలు ఎక్కేముందు, బువాసాహెబ్, ఓ కుర్రాడిని పట్టుకొచ్చాడు.

బాబావారు కోరుకొనే లక్షణాలున్న కుర్రాడు వాడు అన్నాడు.

బాబావారు అతనికేసి చూసి ఏమీ అనలేదు.

కానీ కొత్త బట్టలు ఇచ్చారు.

భోజనం పెట్టించి, ఇంటికి పంపేశారు.

దుజ్‌దాబ్‌లో బయలు దేరిన రైలు స్పెజండ్, క్వెట్టాల్లో ఆగుతుంది.

క్వెట్టాలో దిగుదామా అని మండలివారు అంటే, ఎక్కడా ఆగేది లేదు.

మనం ఇక్కడి నుంచి సరాసరి నాసిక్ వెళ్ళాల్సిందే అన్నారు.

మాసీకి టెలిగ్రామ్ పంపండి.

మనం క్వెట్టాలో దిగటంలేదని చెప్పండి అన్నారు.

మండలివారు బాబా చెప్పినట్లు టెలిగ్రామ్ పంపారు.

నవంబరు పదకొండుకి రైలు స్పెజండ్ చేరింది.

అంటే బాబావారు ఇండియాకు వాపసు వచ్చారు.

పెండు, మియాఖాన్, రూసీ, ఖుర్షేద్, ఇంకా మరికొందరు హార్దిక స్వాగతం పలికారు.

రూసీ దంపతులు వేడివేడి భోజనం పట్టుకు వచ్చారు.

బాబావారు, మండలివారికి రైల్లోనే వడ్డించారు.

భోజనానంతరం, కిటికీ దగ్గర రూసీ నిలబడితే క్వెట్టాకి గుడ్‌బై చెప్పమని సూచనప్రాయంగా బాబా చెప్పారు.

ఇక్కడ నీకు ఏమి పనివుంది.

ఇప్పుడు గుడ్‌బై చెప్పేయి క్వెట్టాకి అన్నారు.

సరదాగా మాట్లాడుతూ వేళాకోళం చేస్తున్నారు బాబా అనుకొన్నాడు రూసీ.

బాబావారు నన్నేదో ఆటపట్టిస్తున్నారు.

బాబావారు నాపై ఏదో చెణుకులు విసురుతున్నాడనుకొన్నాడు రూసీ.

తానూ అదే ధోరణిలో బదులు చెప్పాడు.

ఈ క్వెట్టా వదిలేస్తే ఎలా బాబా.

ఈ ఊరు ద్రాక్ష పళ్ళకి పెట్టింది పేరు.

దేశ దేశాల నుంచి ఎందరో వస్తారు క్వెట్టా ద్రాక్షపళ్ళ కోసం అన్నాడు సరదాగా నవ్వుతూ.

అందరూ అతనితో నవ్వేశారు.

బండి కదిలింది.
ఈ రైలు రోహ్రి వరకే.
అక్కడ బండి మారాలి.
రోహ్రిలో ఏం జరిగిందీ, దుజ్డాబ్ బండి దిగాక మండలివారు సామాన్లని రెండో
రైల్లోకి మారుస్తుంటే బాబావారు బాత్‌రూమ్‌కి వెళ్ళారు.
చాలాసేపటి వరకు రాలేదు.
బాబావారు ఎటువెళ్ళారో తెలియక మండలివారు ప్లాట్‌ఫారం అంతా గాలించారు.
ఎక్కడా బాబావారి జాడ కనబడలేదు.
బాబావారు బాత్‌రూమ్ నుంచి బయటకు రావడం,
గార్డు పచ్చజెండా ఊపడం,
రైలు కూతవేసి కదలడం ఒక్కసారే జరిగాయి.
ప్రతి పెట్టె కిక్కిరిసివుంది.
మండలివారు ఎలాగో అలాగ ఎక్కారుగాని బాబావారి సంగతి ఏమిటి.
రైలు స్పీడు అందుకొంటోంది.
రావ్‌సాహెబ్ ముందూ వెనుకా చూడలేదు.
వెంటనే బాబావారిని భుజాన ఎత్తుకొని,
రైలు ప్రక్కనే పరుగెడ్తూ,
కిటికీలో నుంచి లోపలికి తోసేశాడు.
ఆ వెంటనే తానూ లోపలికి దూకాడు.
రావ్‌సాహెబ్ సమయస్ఫూర్తికి బాబావారు శహభాష్ చెప్పారు.
నీ బుర్ర పాదరసంలా పనిచేసిందీవాళ అన్నారు.
ఈ మెచ్చుకోలు మన రావ్‌సాహెబ్ గారిపై టానిక్‌లా పనిచేసింది.
ఎప్పుడూ చిరాకుపడుతూ, చివాట్లు పెడ్తున్న ఆపద్బాంధవుడు ఒక్కసారి భుజంతట్టి,
భలే బాగా చేశావ్ అంటే, పొంగిపోని ధీరుడు వుంటాడా చెప్పండి.
ఏ మాటకి ఆ మాట చెప్పాలి.
ఆ వాళ రోహ్రిలో రైలు ఎక్కాలంటే,
అదీ బండి కదిలాక,
కిటికీలో నుంచి దూకడం తప్ప
మరో గత్యంతరం లేదు.
బండి కిక్కిరిసివుంది.
పైపెచ్చు బండి కదిలి కదలగానే,
రైలు పెట్టె తలుపు వేసేశారు.

ఈ సంగతి రావ్‌సాహెబ్‌కి తెలుసు.
అందుకనే రైలు ఎక్కమంటే
నా ప్రజ్ఞ ఏమీ లేదు బాబా!
అంతా నీ చలవ, నీ ప్రేరణే
అని మనస్సులోనే ప్రభు ప్రార్థన చేశాడు.
నవంబరు 12వ తేదీ మంగళవారం రాత్రి లాహోర్ చేరారు.
బాగా ప్రొద్దుపోయింది.
స్టేషన్ ప్రక్క హోటల్లో దిగారు.
ఓ రోజున్నారు.
అయితే సామాన్లని ప్లాట్‌ఫారం పైనే వుంచారు.
మండలివారొకరిని కాపలా వుంచారు.
మర్నాడు ఉదయం 11 గంటలకి
బాబావారు టెలిగ్రాఫ్ ఆఫీసుకు వెళ్ళారు.
వెంట ఛాన్జీ కూడా వున్నాడు.
మాకెవరయినా టెలిగ్రామ్‌లు పంపారా అని అడిగారు.
టెలిగ్రామ్ ఆఫీసు అడ్రస్ ఇచ్చాం.
మా పేరున మీకే వస్తాయి మా టెలిగ్రాములు అన్నారు.
మీకెక్కడి నుంచీ టెలిగ్రామ్‌లు రాలేదని అక్కడి సిబ్బంది స్పష్టం చేశారు.
సరే ఏం చేస్తాం అని బాబావారు,
ఛాన్జీ హోటలుకు తిరిగి వచ్చారు.
కాసేపయ్యాక, ఓసారి టెలిగ్రాఫ్ ఆఫీసుకు వెళ్ళిరా అన్నారు ఛాన్జీతో.
బాబావారు చెప్పినట్లే అతను వెళ్ళాడు.
అక్కడి సిబ్బంది మళ్ళీ వెతికారు.
మీకు టెలిగ్రాములు రాలేదన్నారు.
ఇలా ఒకసారా, రెండుసార్లా మొత్తం అయిదుసార్లు పంపారు ఛాన్జీని టెలిగ్రాఫ్ ఆఫీసుకు.
అతగాడు చిత్తం బాబా అంటూ వెళ్ళమన్న ప్రతిసారీ టెలిగ్రాఫ్‌కి వెళ్ళాడు.
ఏమిటీ ఈ పెద్దమనిషి,
ఇన్నిసార్లు వస్తున్నాడు ఒకసారి చెబితే బుర్రకెక్కదా
ఈ మహానుభావుడికి అనుకొన్నారు అక్కడి సిబ్బంది.
అయితే ఐదోసారి ఛాన్జీ వచ్చినప్పుడు,
ఎందుకయినా మంచిదనుకొన్నారో ఏమో,
దగ్గరున్న టెలిగ్రాముల గుట్టలో మరోసారి వెదికారు.

నాసిక్‌కి త్రిప్పిపంపిన టెలిగ్రామ్ కన్పించింది.
ఔరా! ఎంత పొరపాటయిందని
నాలుక కరుచుకొని,
ఆ టెలిగ్రామ్ నకలుని ఛాన్జీకి ఇచ్చారు.
బాబావారి పేర రుస్తుం పంపాడు నాసిక్ నుంచి ఆ టెలిగ్రామ్‌ని.
"మెహెర్‌బాబా, కేరాఫ్ టెలిగ్రాఫ్ ఆఫీసు, లాహోర్" అని అడ్రస్ వ్రాయాలి.
తొందరలో రుస్తుం గారు మెహెర్‌బాబా పేరు వ్రాశాడు కాని,
కేరాఫ్ టెలిగ్రాఫ్ ఆఫీసు అని వ్రాయలేదు.
పాఠకులకి తెలుసుగా బాబావారు ఎక్కడ వుంటున్నా,
ఆ స్థానిక టెలిగ్రాఫ్ ఆఫీసు అడ్రస్‌కి తంతి పంపడం ఓ అలవాటు.
ఒక్కోసారి స్థానిక పోస్టుమాస్టరు గారి అడ్రస్‌కే
బాబావారి ఉత్తరాలని పంపమనేవారు.
ఇందువల్ల బాబావారి అడ్రస్ వెతకడం కష్టమయ్యేది కాదు.
గాంధీ మహాత్ముడికి కూడా ఇంతే,
ఆయన ఎక్కడ వున్నా కేరాఫ్ పోస్ట్ మాస్టారు అని ఉత్తరాలు వచ్చేవి.
ఒక్కోసారి మహాత్మాగాంధీ, కేరాఫ్ ఇండియా అని కూడా అడ్రస్ వ్రాసేవారు.
అయినా పదిలంగా గాంధీ తాతకి అప్పగించేవారు అటువంటి ఉత్తరాలని.
అటువంటి ఉత్తరాలు కొన్ని ఈ అనువాదకుడు సబర్మతీ ఆశ్రమంలో చూశాడు.
సరే! మనం తిరిగి మన బాబా కథలోకి వస్తే,
నాసిక్ త్రిప్పి పంపిన టెలిగ్రామ్ ఛాన్జీకి ఇచ్చారు.
ఐదుసార్లు బాబావారు తనని టెలిగ్రాఫ్ ఆఫీసు
చుట్టూ ఎందుకు త్రిప్పారో ఛాన్జీకి అర్థమయింది.
ఆ వేళ అతని పుట్టినరోజు.
పుట్టిన రోజున నన్ను అనవసరంగా
త్రిప్పుతున్నారనుకొన్నాడు అప్పటివరకూ.
రుస్తుం టెలిగ్రామ్ కాపీని బాబావారికి ఇచ్చాడు.
రెండు రోజులు లాహోరులో గడిపి,
నవంబరు 14న రైలు ఎక్కారు.
ఆరు గంటల నలభై అయిదు నిముషాలకి రైలు.
ఈ రెండు రోజులు బాబావారు
అసలు ఎంగిలి పడలేదు.
అజీర్తి చేసింది.

భోజనం చేయనన్నారు.
రైలులో భోజనానికి ఆర్డరు చేశారు.
అందరూ అన్నానికి కూర్చున్నా మాసాజీ మాత్రం భోజనం చేయలేదు.
నీకేమయిందని బాబావారు అడిగారు.
**బాబా:** భోజనం చేయలేదట ఏమయింది?
**మాసాజీ:** ఏం లేదు బాబా! మీరేమో నిన్న, మొన్న భోజనం చేయలేదు.
ఈవేళ కూడా ఏమీ తినలేదు.
రేపూ ఇలా వస్తుంటే నాకు ఆకలి వేయటం లేదు బాబా.
మాసాజీ మాటలు వింటూనే బాబావారు
బువాసాహెబ్ పైనా రావ్‌సాహెబ్ పైనా ధ్వజమెత్తారు.
వింటున్నారా?
మాసాజీ ఏం చేప్తున్నాడో?
జాగ్రత్తగా వినండి.
గుర్తుంచుకోండి మాసాజీ మాటలు.
అతడిని ఆదర్శంగా తీసుకోండి.
నేను  భోజనం తినటంలేదని మాసాజీ తినటం మానేశాడు.
మీరిద్దరూ వున్నారు.
పశువుల్లా ఎగబడి తింటున్నారని, ఎద్దేవా చేశారు.
నా గురించి మీకేమి పట్టనప్పుడు,
నాతో వుండటం దేనికి?
నా శిష్యులమని గొప్పలు చెప్పుకోవడం దేనికి? అని నిలదీశారు.
బాబావారి చురకలు వాడిగా వేడిగా వున్నాయి.
కానీ ఆ ఇద్దరూ పెదవి కదపలేదు.
బాబావారి చురకల బాణాలు అలవాటయినాయి వాళ్ళకి.
శర పరంపరగా బాణాలు పడితే చాలని కోరుకొంటున్నారు.
ఆ బాణాలు చేసే గాయాలు, తమని బాబాకి చేరువచేస్తాయన్న నమ్మకం వాళ్ళది.
అందుకనే చరిత్రకారుడు అంటాడు కదా:
సంధించి వదిలాడు మరో బాణం ప్రభువుకి
తగిలింది ఆఖరి దెబ్బ మాయా పొరలు..............
లాహోర్ నుంచి నాసిక్‌కి రావటానికి రెండురోజులు పట్టింది.
నవంబరు 16వ తేదీన శనివారం ఉదయం నాసిక్‌లో రైలు ఆగింది.
నావల్, పెద్ద ఆదీ బాబావారికి స్వాగతం పలికారు.

ఇలా ఈ ప్రకారం అలనాటి 1929వ సంవత్సరపు
బాబావారి పరిష్యా యాత్రపై తెరపడింది.
ఈ యాత్ర విశిష్టత ఏమిటి? ప్రత్యేకత ఏమిటి?
ఛాన్జీగారి మాటల్లో చెప్పాలంటే,
ఈ పరిష్యా యాత్ర చరిత్రలో చిరస్థాయిగా వుంటుంది.
ఎందుకు అని అంటే మూడు కారణాలున్నాయన్నారు ఛాన్జీ గారు.
**ఒకటి:** బాబావారు ఎక్కడికి వెళ్ళినా ప్రజలు బ్రహ్మరథం పట్టారు.
పేదలు, ధనికులు అందరూ బాబావారి దర్శనం కోసం తపించారు.
ముక్తి ప్రదాత మెహెర్‌బాబా అని భావించారు.
**రెండు:** బాబావారు మండలివారు పరిష్యా యాత్రలో చాలా కష్టాలు పడ్డారు.
ఎడారి ప్రాంతమయిన లూరిస్థాన్‌లో బందిపోటు దొంగల బెడద ఎక్కువ.
ఆ దారిన వీరంతా బ్రతికి బయటపడ్డారంటే,
అది బాబావారి కృప కాక మరేమీ కాదు.
ఈ ఇసుక దారిలో తినటానికి తిండి,
త్రాగడానికి మంచినీళ్ళు దొరకలేదు చాలాచోట్ల.
అయినా సహనం కోల్పో లేదు మండలివారు.
అది బాబావారి చలవ.
**మూడు:** ఈ పరిష్యా యాత్రలో బాబావారి లాకెట్లు
కొన్ని వేలు పంచిపెట్టాము.
లాకెట్లు మాకు కావాలంటే మాకు కావాలని జనం ఎగబడుతుంటే ఆశ్చర్యం వేసింది.
ఎందుకంటే అది మహమ్మదీయ మతస్థుల దేశం.
మెహెరుడు జొరాస్టరు మతస్థుడు.
మహమ్మదీయ మత సంప్రదాయం ప్రకారం, ఋషుల లాకెట్లు ధరించకూడదు.
కనీసం మహమ్మద్ ప్రవక్త ఫోటో లాకెట్టు కనబడదు ఎవరి షర్టుకీ.
మరి అటువంటిది మెహెర్‌ని లాకెట్లని బాబా ప్రేమికులు పెట్టుకొంటే,
మాకూ కావాలన్నారు చాలామంది ముస్లిమ్‌లు.
బాబావారి పట్ల వాళ్ళ భక్తి, ఇంతా అంతా కాదు.
అది మాటల్లో చెప్పలేము.
బాబావారిని మనసారా ఆరాధించారు.
ఇవన్నీ బాబావారు నాటిన ప్రేమ బీజం ఫలితాలు.
**కాదనగలరా ఎవరైనా.**

**– సశేషం.**

# మరాఠి సహవాస్

**గత సంచికలో**

**భగవంతుడు ఎల్లవేళలా మీకు అత్యంత దగ్గరగా వున్నాడు.**
**మీరు ఉచ్ఛ్వాస నిచ్ఛ్వాశం మీకు పట్టకపోయినా అవి నిరంతరం జరిగిపోతున్నట్లు,**
**మీకు తెలియకపోయినా,**
**మీకు ఎరుక లేకపోయినా, చైతన్యం లేకపోయినా,**
**భగవంతుడు మీ వెంటనే, మీ తోడుగా వున్నాడు. అది మీరు గమనించరు.**
**నీటిలో మునిగిపోతుంటే మీరు తీసుకునే శ్వాస, గాలి గురించి మీకు తెలుస్తుంది.**
**అలాగే, భగవధ్యానంలో, భగవస్మరణలో నిండుగా మునిగితే ఆ భగవంతుని ఎరుక సంపూర్ణంగా అనుభవంలోకి వస్తుంది. ఇందుకోసం ఎన్ని మాటలు చెప్పినా తక్కువే అవుతాయి. ఆ నిజమైన స్థితిని ఎవరికివారు అనుభవించాలి.**
**ఆ దివ్య సముద్రుని ప్రేమలో ఓలలాడాలి అని బాబా శెలవిచ్చారు. ఇక చదవండి!!**

***

చాలా సంవత్సరాల క్రితం ఒక వ్యక్తి నా దగ్గరకొచ్చాడు.
అతను హుందాగా వున్నాడు.
మంచి దుసస్తులు ధరించి వున్నాడు.
నా దగ్గరకొచ్చి గత నాలుగు దశాబ్దాలుగా నేను భగవదన్వేషణలో వున్నానన్నాడు.
ఎందరో సన్యాసులను, సాధువులను ఈ విషయమై కలిశానని చెప్పాడు.
వారు ఏది చెబితే దాన్ని పాటించానని చెప్పాడు.
ఏంచేసినా భగవంతుని దర్శనం మాత్రం లభించలేదన్నాడు.
నన్ను విధేయతతో అనుసరిస్తే నీకు తప్పక భగవత్ సాక్షాత్కారం లభిస్తుందని చెప్పాను.
బాబా ఏది చెబితే దాన్ని ఎంతో విధేయతతో తు.చ. తప్పక పాటిస్తానని,
బాబా కోరితే తన తల నా పాదాల దగ్గర ఉంచుతానని చెప్పాడు.
ఈ మాటలు విని నేనెంతో సంతోషించాను.
అయితే అతని తల నరుక్కునే అవససరం లేదని
కేవలం నగ్నంగా అహ్మద్‌నగర్ నగరంలో తిరగాలని చెప్పాను.
దాంతో అతను అవాక్కయ్యాడు.
తాను అహ్మద్‌నగర్‌లో గొప్ప పేరు ప్రఖ్యాతులున్నవాడినన్నాడు.
నగర్‌లో తనని చాలామంది గుర్తుపడతారన్నాడు.
నగర్‌లో తానేదో పెద్ద పదవిలో కూడా వున్నానన్నాడు.



అలాంటిచోట తాను నగ్నంగా నడివీధిలో తిరిగితే బాగుండదని, ఇది సాధ్యమా బాబా?అని తిరిగి నన్నే ప్రశ్నించాడు. తన తల నరుక్కునేందుకు సిద్ధపడతాడు గాని నా మాటలు విధేయతతో పాటించ లేకపోయాడన్నారు బాబా. చమత్కారాల గురించి రెండు మాటలు ముందుగా చెప్తాను. ఆ తర్వాత ప్రేమ, విధేయత, సరెండర్‌ల గురించి వివరంగా చెప్తానన్నారు. ఆధ్యాత్మిక పథం గురించి తెలుసుకోవడం చాలా కష్టమైన పని. ఆధ్యాత్మిక పథంలో వున్న వారి గురించి తెలుసుకోవడం మరింత కష్టమైన విషయం.భారతదేశంలో సాధారణంగా కాషాయ దుస్తులు ధరించి, పెద్ద గడ్డం, విరబోసిన జుట్టుతో వున్నవారు కంటబడితే, భక్తి ప్రపత్తులతో వారి వెంటపడేవారు చాలామంది వుంటారన్నారు. ఇది సర్వసాధారణం. ఈ విషయంలో చదువుకున్నవాళ్ళు, మేధావులు, ధనికులు వీరూవారన్న తారతమ్యం ఏమీ లేదన్నారు. చైతన్యం ఏడు భూమికల్లో వుంటుంది. మొదటి భూమికలోకి అడుగిడగానే మానవ దేహ చైతన్యాన్ని కోల్పోతారు. అనేక అద్భుత దృశ్యాలు వారికి కనబడతాయి. వీనులవిందైన సంగీతం వినబడుతుంది. తియ్యతియ్యని వాసనలు వారి నాసికానికి తాకుతాయి. పిచ్చివాడైపోతాడు. క్రమేణా ఆధ్యాత్మికపథంలో ఒక భూమిక నుండి మరో భూమికకు పురోభివృద్ధి సాధించేటప్పుడు తన చైతన్యాన్ని క్రమేణా పోగొట్టుకుంటాడు. మంచం మీద నుంచి నిద్ర లేచేటప్పుడు మనం కప్పుకున్న దుప్పటి కాని, రగ్గుని కానీ తొలగించుకుంటూ ఎలా పడుకున్న మంచంపై నుంచి లేస్తామో అలాగే ఆధ్యాత్మికంగా ఒక భూమిక నుండి మరో భూమికలోకి ప్రవేశించేటప్పుడు చైతన్యాన్ని కోల్పోతారు. ఆధ్మాత్మిక పథంలో వున్న వ్యక్తి దాదాపుగా ఒక పిచ్చివాడిలాగా కనబడతాడు.
ఉదాహరణకి బాబా ప్రేమికుడైన రంగోలే, సరోష్‌లని చూడండి.
డాక్టర్ల పరిభాషలో రంగోలే పిచ్చివాడనుకుంటే,
సరోష్ ఆధ్యాత్మికపథంలో వున్న పిచ్చివాడనుకుందాం.
సరోష్‌కి తన దేహాన్ని గురించి ఏమాత్రం పట్టించుకోడు.
అతనెప్పుడు తింటాడో, పడుకుంటాడో అతనికే తెలియదు.
బయటకి చూడటానికి మాత్రం సరోష్, రంగోలే

ఇద్దరూ పిచ్చివారి మాదిరిగానే కనిపిస్తారు.
వీరిద్దరిలో గల తేడాని గుర్తించడం అంత సులభం కాదు.
ఈ సందర్భంలో బాబా తిరిగి పూణేలోని ఫకీర్ బువా గురించి చెప్పారు.
చాలా కాలం మెహెరాబాద్‌లో ఓ స్కూలు, ఆసుపత్రి, పిచ్చివాళ్ళ ఆశ్రమం నిర్వహించామని బాబా చెప్పారు.
ఆ పిచ్చివాళ్ళ ఆశ్రమంలో ఫకీర్ బువా అనే పిచ్చివాడుండేవాడు.
పూణేకు చెందిన తేబాలి అనే కుర్రవాడు ఆ ఆశ్రమంలో పనిచేస్తుండేవాడు.
మెహెరాబాద్‌లో పిచ్చివాళ్ళ ఆశ్రమం మూసేశాక ఫకీర్ బువాను పూణేకు పంపించి వేశాం. నా మాదిరిగా ఫకీర్ బువా తన చేతివ్రేళ్ళను కదులుస్తూ వుండడం ఒక అలవాటు వుండేది. కాగా, ఈ ఫకీర్ బువా నా ప్రతినిధిగా పూణేలో వుంటున్నాడని తేబాలి ప్రచారం చేశాడు. దాంతో సస్థానిక ప్రజలు ఫకీర్ బువా దర్శనార్థం క్యూ కట్టారు.
ఇంతలో సహవాసీలలో ఒకరైన పి.ఎన్. లింకార్ లేచి నిల్చొని పూణేలో తాను ఫకీర్ బువా దర్శనం చేసుకున్నానని చెప్పాడు.
ప్రస్తుతం ఫకీర్ బువా మరణించాడని చెప్పాడు.
బాబా తన సంభాషణ కొనసాగిస్తూ వాస్తవానికి ఫకీర్ బువా ఒక పిచ్చివాడు.
అతనికేమీ తెలియదు. అతను ఆధ్యాత్మికపథంలో లేడు.
అలాగని పిచ్చివాడిలాగా నటించడం లేదు.
అతను నిజంగానే పిచ్చివాడు.
తన దగ్గరకి స్థానిక ప్రజలు ఎందుకొస్తున్నారో
తనకెందుకు నమస్కరిస్తున్నారో
ఇత్యాది విషయాలేవీ అతనికి తెలియదు.
అయితే, ఈ విషయంలో బాబా హెచ్చరిక చేస్తూ ఇలా అన్నారు.
మీరు ఆధ్యాత్మికపథంలో లేకుండా ఏదో వున్నట్లు కపట నాటకంగా ప్రవర్తించవద్దని హెచ్చరించారు. ఇది నీచాతి నీచమైన పాపమని అన్నారు.
సమాజంలో ఎందరో కపట సన్యాసులున్నారు.
వారేదో గొప్ప ఆధ్యాత్మిక గురువులుగా ప్రకటించుకుంటారు.
దాంతో వారి చుట్టూతా ఎందరో స్థానికులు గుమ్మిగూడతారు.
భగవంతుడు ఎంతో దయగలవాడు.
భగవంతుడు ప్రతి ఒక్కరినీ వారి చేసిన తప్పులని క్షమించి వదిలిపెడతాడు.
కానీ భగవంతుడు కపట ప్రవర్తనను మాత్రం క్షమించడు.
నీవు మంచివాడివి కావచ్చు, లేదా చెడ్డవాడివైనా కావచ్చు.

మనసస్సులో దుర్మార్గపు ఆలోచనలుంచుకొని పైకి ఏమీ ఎరుగనట్లు ఒక సజ్జనుడులాగా ప్రవర్తించడమే కపటము అని బాబా అన్నారు.

నేనెప్పుడూ చెప్తుంటాను ఏమనంటే

నన్ను ప్రేమించేవారికి నేను అవతార పురుషుడను, భగవంతుడిని అని పూర్తి నమ్మకం వుంటేనే తనకు తెలిసిన వాళ్ళతో నా గురించి వారు భావించినట్లు చెబితే బాగుంటుంది. వారికి ఏమాత్రం అణువంత అనుమానమున్నా మెహెర్‌బాబా భగవంతుడని చెప్పొద్దు.

నీవు నా గురించి చెప్పాల్సివచ్చినప్పుడు,

నేనొక దొంగ బాబాని అని నీవనుకుంటే

ఆ అభిప్రాయాన్నే నీ పరిధిలో నీకు తెలిసినవాళ్ళతో చెప్పు.

నీ మనసస్సులో నేనొక దొంగ బాబానని అనుకొంటూ

బయటకు మెహెర్‌బాబా సాక్షాత్తు ఈ యుగావతారుడినని

పొరపాటున కూడా ప్రచారం చేయొద్దు.

నీవు నా గురించి ఏమి చెప్పినా

దాని ప్రభావం నాకు ఏమాత్రం వుండదు.

ఈ యావత్తు ప్రపంచం నాకు పాదాక్రాంతమైనా

లేదా నన్ను పూర్తిగా వ్యతిరేకించినా కూడా

నాకు ఏమాత్రం తేడా వుండదు.

ఈ రెండూ నాకు సమానమే అవుతాయి.

నన్ను పొగిడినా, తెగిడినా రెండూ నాకు సమానమే.

అబ్దుల్ మజీద్ అనే సహవాసీని ఉద్దేశించి

నీకు నా యెడల అనుమానముంటే ప్రజలతో నేను భగవంతుడినని,

అవతారుడినని ఏమాత్రం చెప్పొదు.

నేను భగవంతుడిని, ఈ యుగావతారుడిని, పురాణపురుషుడిని, సనాతనుడిని, ప్రేమావతారుడినని, మెహెర్‌బాబా మినహా అంతా మిధ్య అని ప్రజలనుద్దేశించి నీవు ప్రసంగిస్తున్నావనుకో, ఆ ప్రసంగం మధ్యలో నీ భార్య మరణించిదన్న టెలిగ్రాం అందుకుని నీవు బెంబేలు పడుతూ, అరుచుకుంటూ, రొమ్ములు చరుచుకుంటూ, ఏడుస్తూ అక్కడి నుండి నీవు పారిపోతే, అప్పటిదాకా నీ ప్రసంగాన్ని ఆలకిస్తూ చుట్టూవున్న ప్రజలు నీ గురించి ఏమనుకుంటారని బాబా ప్రశ్నించారు.

నీవు మనసస్సులో ఏమని భావిస్తావో

నీవు ఆచరణలో ఏది అమలు చేయగలవో

దానినే పలువరికి మీ ప్రసంగంలో చెప్పండి.

కానీ మీరు ఆచరణలో చూపలేనిది, ప్రజలను ఆకర్షించేందుకు

కేవలం మాటలలో చెప్పొద్దని బాబా హితవు చెప్పారు.
నా మాటలు, నా సందేశాలు, నా ప్రవచనాలు
మీరు ఎన్నడైతే ఆచరణలో అమలు చేయగలరో
ఆనాడే వాటిని పలువురికి చెప్పడానికి ప్రయత్నించండి.
అంతేగాని మీరు ఆచరించలేని, అనుసరించలేని
నా ప్రవచనాలను, నా సందేశాలను పలువురికి తెలియజేయడానికి
మీరు ప్రయత్నించడం వృద్ధా అన్నారు.
అబ్దుల్ మాజిద్ ఖాన్ నాకు నీ అవతార తత్వంపై అనంతమైన నమ్మకం వుందన్నాడు. కాబట్టి నేను నీ గురించి గట్టిగా ప్రజలందరికీ చెప్పగలను అని అన్నాడు. బాబా సమాధానమిస్తూ, అవును! నీ గురించి నాకు తెలుసు. నీకు నాపై గట్టి నమ్మకముంది. నీవు ఒక ఆణిముత్యంలాంటివాడివని బాబా కితాబిచ్చారు. ఆ దరిమిలా 15 నిముషాలు విరామం ప్రకటించారు. అనంతరం సమావేశ హాలులో హాజరైన సహవాసీలనుద్దేశించి బాబా తన ప్రసంగం ఇలా కొనసాగించారు.

# జీవిత సభ్యత్వం

మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- ఆన్‌లైన్‌లో పంపగోరువారు శ్రీమతి శారద, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, సైనిక్‌పురి బ్రాంచి, సికింద్రాబాద్.

**SB A/C NO: 173201000029152,**
**IFSC CODE: IOBA 0001732.**

మెహెర్‌బాబా పత్రిక వార్షిక సభ్యత్వం రూ. 100/- ఆన్‌లైన్‌లో పంపగోరువారు శ్రీమతి శారద, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, సైనిక్‌పురి బ్రాంచి, సికింద్రాబాద్.

**SB A/C NO: 173201000027973,**
**IFSC CODE: IOBA 0001732.**

వార్షిక సభ్యత్వం పోస్టులో మనీ ఆర్డర్, బ్యాంకు చెక్కు, లేదా డిమాండ్ డ్రాఫ్ట్, ద్వారా పంపువారు ఈ క్రింది పోస్టలు అడ్రస్సుకు పంపవల్సింది.

**మా అడ్రస్:**

ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32, జె.జె. నగర్ కాలనీ పోస్టు,
సికింద్రాబాద్-500087.
ఫోన్: 99595-53218.
**email: malladisukku@gmail.com**

# అనంతమైన ప్రేమ ప్రయాణం
## ENDLESS JOURNY OF LOVE

**Endless Journy of Love (EJL).**
అవును!! ఇదొక క్రొత్త సంస్థ. హైదరాబాద్‌లో రిజిష్టర్ చేయించారు.
రిజిష్టర్ నంబరు **1269/2015.** ఈ సంస్థకు అధ్యక్షులు -శ్రీ బి. రామక్రిష్ణయ్య ప్రధాన కార్యదర్శి డా. యస్. నరేంద్ర ప్రసాద్. ఫోన్. 995-187-5867.
ఇ-మెయిల్. ejlamb77@gmail.com.
ఈ సంస్థ గురించి క్లుప్తంగా...మెహెర్‌బాబా తన విశ్వ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచంలోని అనేక పట్టణాలతోపాటు మారుమూల కుగ్రామాలను సయితం సందర్శించారు. ఆయా ప్రదేశాలలో తన కోసం ఎదురుచూస్తున్న ఎందరికో దర్శనమిచ్చారు. మన దేశంతో పాటు, యూరప్, అమెరికా, ఆస్ట్రేలియా తదితర అనేక దేశాలలో బాబా పర్యటించారు. తన పాద స్పర్శతో ఆయా ప్రాంతాలను పునీతం చేశారు. తాను ఏ ప్రదేశానికి వెళ్ళినా అక్కడ కొన్ని క్షణాలు మాత్రమే వున్నా కూడా ఆయా ప్రాంతాలు ఆధ్యాత్మికంగా ఎంతో పురోభివృద్ధిని సాధిస్తాయని బాబా అన్నారు. మెహెర్‌బాబా పర్యటించి పునీతం చేసిన ఆనేకచోట్ల నేడు అక్కడ మెహెర్‌బాబా భక్తులుగాని, మెహెర్‌బాబా కేంద్రాలుగాని లేకపోయినప్పటికీ గత 5-6 సంవత్సరాలుగా ఆయా ప్రదేశాలలో బాబాకు ప్రేమిక బృందం పర్యటిస్తోంది. ఆ మాదిరిగా పరిశీలిస్తే, 2010 అక్టోబరులో బాబా బృందం బెనారస్ వెళ్ళారు.
2012 జూన్‌లో మంజిల్-ఇ-మీమ్, ముంబాయిలో ప్రత్యేక సహవాస్ నిర్వహించారు. 2013 ఏప్రిల్‌లో ఉత్తర కాశీ, 2014 సెప్టెంబర్‌లో గుజరాత్ రాష్ట్రంలోని సూరత్, 2015 ఏప్రిల్‌లో శ్రీనగర్, జమ్మూ&కాశ్మీర్‌లలో పర్యటించి, బాబావారి సత్సంగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా ప్రదేశాలలో భోజన, బస ఏర్పాట్లు అనుకూలంగా ఉన్నా, బాబా బృందం వాటిని పెద్దగా పట్టించుకో లేదు. అవతారుడు నడియాడిన ప్రదేశాలలో ప్రేమిక సహవాస్‌లో పాల్గొన్నామని తృప్తిగా సంతోషించారు. ఆయా ప్రదేశాలలో స్థానికులు కూడా చాలా సంవత్సరాల తర్వాత తిరిగి మెహెరుడి గురించి తెలుసుకున్నామని ఆనందించిన సందర్భాలు అనేకం. అందుచేతనే, ఇకపై కూడా ఈ కార్యక్రమాలను నిర్విఘ్నంగా కొనసాగించేందుకు వీలుగా **ENDLESS JOURNY OF LOVE** క్లుప్తంగా E.J.L. పేరిట ఒక నూతన సంస్థను ఏర్పాటు చేశారు. ఈ సంస్థను తెలుగులో సమానార్థంగా **'అనంతమైన ప్రేమ**

**ప్రయాణం'** అని చెప్పుకోవచ్చు. అవతారుని నామవ్యాప్తితోపాటు, ఆయన సంక్షిప్త సందేశం –సేవా ధర్మంలో ప్రావీణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టాలన్నది సంస్థ లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.

**శుభం భుయాత్!!**

ఇదిఇలావుంటే, **'అనంతమైన ప్రేమ ప్రయాణం' సంస్థ తరఫున ఈ ఏడాది కార్యక్రమంగా** తూర్పు తీరాన వున్న పూరీ, రాంచీ, కోల్‌కత్తాలలో 2016 ఫిబ్రవరి 11 నుండి 14 వరకు 4 రోజుల పర్యటన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రమారమిన నూరుమందికి పైగా బాబా ప్రేమికులు ఈ ప్రయాణంలో పాల్గొన్నారు. ప్రయాణం ముగిశాక, ఈ కార్యక్రమంలో పాల్గొన్న మా ప్రత్యేక ప్రతినిధి అందజేసే యాత్రా విశేషాలు, యాత్రలోని పదనిసలు సవివరంగా మార్చి 2016 సంచికలో ప్రచురించగలం. కాగా, పూరీ, రాంచీ, కోల్‌కత్తాలలో మెహెర్‌బాబా నిర్వహించిన కార్యక్రమాల విశేషత గురించిన సమాచారాన్ని క్లుప్తంగా ఈ సంచికలో అందజేస్తున్నాం.

**దయచేసి స్పందించ గలరు!!**

# పూరీ

ఒరిస్సా రాష్ట్రంలో వున్న పూరీ పట్టణాన్ని 1919 నవంబర్‌లో తిరిగి 1941 ఫిబ్రవరిలో బాబా రెండుసార్లు పర్యటించారు. పూరీ పట్టణం వేలాది మంది హిందువులకు పవిత్ర క్షేత్రం. పూరీలోని జగన్నాధుడు, బలబధ్ర, సుభధ్ర ఆలయాలున్నాయి. వేలాది మంది హిందువులు ప్రతి ఏటా పూరీ జగన్నాథుడిని దర్శించుకుంటారు. ప్రతి ఏటా జూన్–జూలైలలో నిర్వహించే జగనాథ రధయాత్రలో ఎందరో పాల్గొంటారు. సద్గురువు ఉపాసనీ మహారాజ్ ఆదేశాల మేరకు మెహెర్‌బాబా తొలిసారిగా పూరీ పట్టణాన్ని 1919లో సందర్శించారు. ఆనాడు బాబా తన శిష్యుడైన సదాశివపటేల్‌తో ఆలయాన్ని దర్శించారు. ఇక్కడ ఆలయంలోకి హిందువులని మాత్రమే అనుమతిస్తారు. ఆలయంలోని పిండారీలు (పూజారులు) మెహెర్‌బాబా పేరు గురించి వాకబు చేసినప్పుడు సదాశివపటేల్ జగత్ నారాయణ్‌గా చెప్పినట్లు మనకు లార్డ్‌మెహెర్ ద్వారా తెలుస్తుంది. సముద్ర స్నానం ఆచరించి నేటి జగన్నాథుడు

ఆనాటి జగన్నాథుడిని దర్శించుకున్నాడని, పిండారీలకు పెద్దఎత్తున దక్షిణ ఇచ్చారని తెలుస్తుంది. ఆ దరిమిలా బాబా ఇక్కడ నుండి బెనారస్ వెళ్ళారు. అక్కడ ఉపాసనీ మహారాజ్, షిరిడిసాయి స్మృత్యర్థం మహా యజ్ఞం నిర్వహించారు. సాయి భక్తులు అనేక మంది ఈ యజ్ఞంలో పాల్గొన్నారు. మరో విశేషమేమంటే, యజ్ఞానంతరం ఏర్పాటుచేసిన భోజన కార్యక్రమంలో హిందూ పండితులు పాల్గొనబోమన్నారు. సాయిబాబా ముస్లిం మతస్థుడు కాబట్టి తాము ఈ విందును బహిష్కరిస్తున్నామన్నారు. ఉపాసనీ కోపోద్రిక్తుడై

వారందరినీ ఆ ప్రాంగణం నుండి తరిమికొట్టమని ఆదేశించాడు.
మెహెర్‌బాబా పూరీ పట్టణాన్ని తిరిగి 1941 డిశంబరు 11న పర్యటించారు. మండలి సభ్యులైన బైదుల్, సావక్ కొత్వాలల్‌తో కలిసి బాబా పూరీలో మస్తులతో సాంగత్యం చేశారు. అనంతరం, బాబా వయా వాల్తేరు మీదుగా మద్రాసు వెళ్ళారు.

## రాంచీ...

నేటి జార్ఖండ్ రాజధాని రాంచీ. గతంలో బీహార్ రాష్ట్రంలో ఓ భాగంగా వుండింది. మన దేశంలో మెహెర్‌బాబా ఏడు ప్రదేశాలలో మస్తు ఆశ్రమాలను ఏర్పాటుచేస్తే, అందులో రాంచీలోని మస్తు ఆశ్రమం కూడా ఒకటి.
1940 జూన్ 18న తొలిసారిగా రాంచీ పట్టణాన్ని బాబా సందర్శించారు.
ఆ సమయంలో బాబా కలకత్తా నుండి వచ్చి ఇక్కడ మస్తుల కార్యక్రమం నిర్వహించారు. స్థానికంగా వున్న ప్రిన్స్ విక్టర్ బంగళాలో బాబా బస చేశారు.
అనంతరం మండలి సభ్యులైన పెండూ, కాకాలతో కలిసి బాబా మెహెరాబాద్‌కు వెళ్ళారు. మండలి సభ్యులైన గుస్తాద్‌జీ, సావక్ కొత్వాల్‌లను తాను మెహెరాబాద్ నుండి తిరిగి వచ్చేదాకా రాంచీలోనే వుండమని బాబా ఆదేశించారు. ఆ సమయంలో
వారిని ఉపవాసం ఉండమని ఆదేశించారు. సుమారు రెండు వారాల తర్వాత అంటే 1940 జూలై 3వ తారీఖున మెహెర్‌బాబా తిరిగి మెహెరాబాద్ నుండి రాంచీకి రైల్లో బయల్దేరారు. బాబాతోపాటు 20 మంది స్త్రీ మండలి, 8 మంది పురుష మండలి వున్నారు. ముందుగా, జూలై 5న బాబా బృందం చక్రధర్‌పూర్ చేరుకుని అక్కడి నుంచి మూడు బస్సుల్లో రాంచీ వచ్చారు. బాబావారి బృందంతో పాటు ముగ్గురు మస్తులు చట్టిబాబా, షలియద్‌ఖాన్, మహ్మద్ మస్తులు కూడా వున్నారు. వారందరికీ గోల్‌కోఠి ప్రాంతంలో బస ఏర్పాటుచేశారు. రాంచీ వచ్చినప్పటి నుండీ చట్టి బాబా ఎందుకో అవిశ్రాంతంగా వున్నాడు. ఆ సమయంలో బాబా పలుమార్లు చట్టిబాబాను ఏకాంతంగా కలిశారు. రెండవ ప్రపంచ యుద్ధ సమయమది. నాటి సమాజంలో తీవ్ర దుర్భిక్షం నెలకొని వుంది. వారు బస చేసిన ప్రాంతంలో బావిలో చుక్క నీళ్ళు లేవు. త్రాగడానికి, వంటకు కూడా నీళ్ళు లేకపోవడంతో మండలివారు అనేక అవస్థలు పడవల్సి వచ్చింది. బాబా తన స్త్రీ మండలితో మాట్లాడుతూ వారు బస చేసిన బంగళా బాగుందా? అని అడిగారు. చాలా బాగుంది బాబా అని జవాబిచ్చారు. ఈ పర్యటనకు ఒక నిర్ణీత లక్ష్యం వుంది. అందుకోసమే మిమ్మల్ని అందర్నీ తీసుకువచ్చాను. ఈ పర్యటనలో మీరందరూ ఇబ్బంది పడుతున్నారు. కానీ నా విశ్వ కార్యక్రమంలో ఇవన్నీ తప్పనిసరి అని బాబా వారిని సమాధానపరిచారు. 1940 జూలై 6న మెహెర్‌బాబా ఒక సర్క్యులర్‌ను బొంబాయి, నాసిక్, అహ్మద్‌నగర్, అమెరికా, యూరప్‌లలో వుంటున్న సుమారు సుమారు 240

మంది ప్రేమికులకు పంపమన్నారు. ఆ సర్క్యులర్‌లో 31 నియమ నిబంధనలు ఉటంకించారు. తన ప్రేమికులు ఆ నియమావళిని తు.చ.తప్పక పాటించవలెనని కోరారు. 1940 ఆగస్టు 1 నుండి 1941 జూలై 31 వరకు సుమారు ఏడాదిపాటు ఆ కఠిన నియమావళిని తన ప్రేమికులు పాటించాలని, అందుకు అంగీకరించిన ఎడల తమ చేవ్రాలతో అంగీకారం తెలియజేయాలని జారీచేసిన సర్క్యులర్‌లో పేర్కొన్నారు. ఈ సమయంలో తన ప్రేమికులు అత్యవసర పరిస్థితిలో టెలిగ్రామ్‌లు పంపవచ్చుగాని ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు చేయొద్దని ఆదేశించారు. ఈ సమయంలో రోజుకి ఒక్కపూటే భోజనం చేయవలెనని, రెండుసార్లు కాఫీ లేదా టీ తీసుకోవచ్చని ఆదేశించారు. జూలై 7న బాబా కాకాబారియాను కలకత్తా పంపారు. అక్కడున్న మస్తు కరీం బాబాను తనతో రాంచీకి తీసుకురమ్మన్నారు. కరీం బాబాకు ఒక వింతైన అలవాటు వుండేది. అదేమంటే అతను రాగి నాణాలను ఆహారం తీసుకున్నట్లు మింగేసేవాడు. ఆ నాణాలను మలంలో నుండి ఏరుకుని నీళ్ళతో కడిగి, గుడ్డతో శుభ్రంచేసి తిరిగి నోట్లో వేసుకునేవాడు. భౌతికంగా చాలా అపరిశుభ్రంగా వుండేవాడు. దగ్గరకెళ్ళితే మాటలకందనంత కంపుకొట్టేవాడు. అతడు వేసుకున్న దుస్తుల్ని మార్చాలన్నా, స్నానం చేయించాలన్నా మండలివారిని సయితం అనుమతించేవాడు కాదు. ఈ సమయంలోనే బాబా స్త్రీ మండలిని జోనా వాటర్ ఫాల్స్‌కి, ఆ తర్వాత స్థానికంగా వున్న సర్కస్ ప్రదర్శనకి తీసుకెళ్ళారు. అనంతరం 1940 జూలై 19న ముందుగా కలకత్తా చేరుకుని అక్కడ నుండి మెహెరాబాద్‌కి వెళ్ళారు. కొన్ని రోజుల తర్వాత ఇక్కడున్న మస్తు ఆశ్రమాన్ని కూడా మెహెరాబాద్‌కు తరలించారు.

## మెహెర్‌బాబా కోల్‌కత్తా పర్యటన...

1916 నుండి 1950 మధ్యకాలంలో మెహెర్‌బాబా కోల్‌కత్తా నగరాన్ని ఎనిమిదిసార్లు సందర్శించారు. ఆ సమయంలో బాబా పేదలకు అన్నదానం, మస్తులతో సాంగత్యం నిర్వహించారు. కాగా, 1916లో ప్రప్రథమంగా బాబా కలకత్తా నగరాన్ని సందర్శించారు. పూణేలో హజరత్ బాబాజాన్ మెర్వాన్ భృకిటిన ముద్దాడిన తొలినాళ్ళవి. తల్లి షిరీన్‌మాయిని సంతోషపెట్టేందుకు ఆ సమయంలో బాబా కలకత్తాలో ఓ చిన్న ఉద్యోగంలో చేరారు. బాబావారి మేనమామ రుస్తుం కలకత్తాలో ఒక సినిమా థియేటర్‌లో పని చేస్తుండేవాడు. మెర్వాన్‌కు కూడా స్థానిక సినిమా థియేటర్‌లో టూర్ మేనేజర్‌గా ఉద్యోగం ఇప్పించాడు. కలకత్తాలో మెర్వాన్‌గా బాబా మూడు నెలలపాటు తన మేనమామ ఇంట్లో వున్నారు. అయితే కొద్దిరోజుల్లోనే సినిమా థియేటర్ యజమాని కన్నుమూయడంతో ఆ సంస్థ మూతపడటం, బాబా తిరిగి పూణే చేరుకోవడం జరిగింది.

**రెండవసారిగా** బాబా కలకత్తాకు 1940 జూన్ 11న విచ్చేశారు. స్థానిక బ్రాడ్‌వే

హోటల్‌లో బస చేశారు. ఆరవ భూమికలో వున్న మస్తు కరీం బాబాతో సాంగత్యం చేశారు. కరీం బాబా కలకత్తా నగరానికి ఆధ్యాత్మిక ప్రతినిధి అని బాబా ప్రకటించారు. అనంతరం మరికొంతమంది మస్తులతో సాంగత్యం జరిపి జూన్ 18న బాబా తన బృందంతో రాంచీ వెళ్ళారు.

**మూడవసారి పర్యటన 1940 జూలై:**

రాంచీ నుంచి మస్తులని, మండలివారినందర్నీ మెహెరాబాద్‌కి పంపించేశాక ఆ మర్నాడు అంటే 1940 జూలై 19న స్త్రీ మండలి, పురుష మండలిలోని కాకా మరియు ఛాంజీలను తీసుకుని బాబా తిరిగి కలకత్తా వచ్చారు. కలకత్తాలో మేజస్టిక్ హోటల్‌లో బస చేశారు. కలకత్తాలోని బొటానికల్ గార్డెన్స్, అతి పెద్ద మర్రిచెట్టు, జూ, కాళీ దేవాలయం, జైన్ దేవాలయాలను సందర్శించారు. కలకత్తాలోని మార్కెట్ వీధుల్లో నడియాడారు. అనంతరం మెహెరాబాద్‌కు జూలై 23న బయల్దేరి వెళ్ళారు.

**నాల్గవసారి పర్యటన 1941 ఫిబ్రవరి:**

నాల్గవసారిగా మస్తుల సాంగత్యం కోసం 1941 ఫిబ్రవరిలో కలకత్తాలో పర్యటించారు.

**ఐదవసారి పర్యటన 1943 అక్టోబరు:**

1943 అక్టోబరు 14న మెహెర్‌బాబా కలకత్తాను ఐదవసారిగా పర్యటించారు. ఒక ప్రత్యేక కార్యక్రమ నిర్వహణ కోసం బాబా కలకత్తాకు వచ్చారు. ఈ సమయంలో ప్రతిరోజూ 50 మంది మధ్యతరగతివారికి, ఎవరైతే రోడ్డుమీదకు వచ్చి బిక్షం అడగలేరో అటువంటి మధ్యతరగతి వారికి అన్నదానం నిర్వహించ తలపెట్టారు. బాబా ఏర్పాటుచేసే ఈ అన్నదాన కార్యక్రమం గురించి ఎటువంటి ప్రచారం ఉండరాదని, తన గురించి పలువురికి తెలియకూడదని బాబా షరతు విధించారు. ఈ సమయంలో ఒక మద్రాసీ అధికారి శ్రీ సి.ఆర్. సుందర్ రాజన్ తన సొంత ఇంటిని బాబా కోసం కేటాయించాడు. దూరం నుండే బాబాను దర్శించుకున్న సుందర్ రాజన్ ఎటువంటి షరతులు లేకుండా తన సొంత ఇంటిని బాబా కోసం కేటాయించాడు. ఇంటితోపాటు తన కారును, డ్రైవర్‌ను కూడా బాబా చేస్తున్న సేవ కోసం అందజేశాడు. తన ఇంటి మొత్తాన్ని బాబా బృందానికి అప్పజెప్పి తన కోసం ప్రక్కనే వున్న చిన్న గదిలో తన సామాన్లతో సర్దుకున్నాడు. బాబాకు ఎటువంటి అసౌకర్యం కలగని రీతిలో అతను మసులుకోవడమే కాకుండా తన గదిలో నుండి తన కాలి జోళ్ళను చేత్తో పట్టుకుని బయటకు వచ్చి ధరించేవాడని చెప్తారు. కాలి జోళ్ళతో నడిస్తే బాబావారికి డిస్టర్బ్ అవుతుందని అతను భావించాడు. బాబా రోజుకి యాభై మందికి చొప్పున నెల రోజులపాటు భోజనం ఏర్పాటు చేయాలనుకున్నారు. అయితే, ఆ దరిమిలా బాబా మనస్సు మార్చుకుని అక్టోబరు 19న పేదవారైన మధ్యతరగతి వారందరికీ ఒకే రోజున భోజనం ఏర్పాటుచేశారు.

బాబా స్వయంగా విచ్చేసిన వారందరికీ భోజనం వడ్డించారు.
వారు అవతారుడిని దగ్గర నుండి దర్శించుకున్నారు. వారందరికీ భోజనంతోపాటు పురుషులకి ధోవతి, స్త్రీలకు చీర, రవిక అందజేశారు. సుమారు 10 వేల మందికి చపాతీలు తయారుచేసి రోడ్డుమీద వున్న పేదవారందరికీ పంపిణీ చేశారు. అనంతరం మస్తుల సాంగత్యం చేశారు. అక్టోబరు 20న బాబా కలకత్తా నుండి లక్నో బయల్దేరి వెళ్ళారు.

**ఆరవసారి పర్యటన 1945 అక్టోబరు:**

రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన పిదప 1945 అక్టోబరు 7న మెహెర్‌బాబా తిరిగి కలకత్తా నగరంలో పర్యటించారు. ఈ దఫా చిత్తరంజన్ ఎవెన్యూలో వున్న మేజస్టిక్ హోటల్‌లో బస చేశారు. అక్టోబరు 12న సుమారు 50 మంది మస్తులతో బాబా సాంగత్యం చేశారు. అక్టోబరు 11న 601 మంది పురుషులు, 400 మంది స్త్రీలు మొత్తం 1001 మంది కాళ్ళు కడిగి వారికి దైవ దక్షిణ ఇచ్చారు. అక్టోబరు 14న సాయంత్రం మిడ్నాపూర్‌కి బయల్దేరి వెళ్ళారు.

**ఏడవసారి పర్యటన 1948 మార్చి:**

1948 మార్చి 30న ప్రస్తుతం బంగ్లాదేశ్ రాజధానిగా వున్న ఢాక నగరానికి వెళుతూ మార్గమధ్యంలో కలకత్తాను సందర్శించారు. తిరుగు ప్రయాణంలో ఏప్రిల్ 1న కలకత్తా నగరంలో మస్తుల సాంగత్యం చేసి హరిద్వార్‌కు బయల్దేరి వెళ్ళారు.

**ఎనిమిదవసారి పర్యటన 1950 అక్టోబర్ – నవంబర్:**

ఈ పర్యటనలో బాబా కొంతమంది మస్తులను కలిశారు. ఒక పేద కుటుంబానికి 500 రూపాయలు దక్షిణ ఇచ్చారు. సద్గురువు రామకృష్ణ పరమహంస నివసించిన రామకృష్ణ మఠాన్ని సందర్శించారు. నడుముకి గోచీ లాంటిది కట్టుకుని రామకృష్ణ మఠంలోనే సుమారు అరగంట సేపు వున్నారు. తన ఆంతరంగిక, ఆధ్యాత్మిక కార్యక్రమం ముగిసిన పిదప యధాప్రకారం తన దుస్తులు ధరించి దేవాలయం బయట బిక్ష కోరారు. బాబా ఆదేశాల మేరకు బాబా మండలి సభ్యుడైన పెండూ చేత పేదలకు దక్షిణ ఇప్పించారు. భగవంతుడు మెహెర్‌బాబా బిక్షాం దేహీ అంటే ఆనాటి బెంగాలీ బాబులు చాలామంది చేయి ఖాళీ లేదన్నారట. ఐతే స్థానికంగా ఒక ఇంట్లో మాత్రం వంట వండుతున్నామని కొన్ని క్షణాలు ఆగవల్సిందిగా కోరి, బాబాకు బిక్ష వేసి ఆయన ఆశీశ్శులందుకున్నారు. అనంతరం అక్కడ్నుండి బాబా చెన్నైకి బయల్దేరి వెళ్ళారు. ఆ మాదిరిగా అవతారుని పాద స్పర్శతో పునీతమైన పూరీకి ఫిబ్రవరి 11న, రాంచీకి ఫిబ్రవరి 12న, కలకత్తాకి ఫిబ్రవరి 13, 14 తారీఖులలో నాలుగు రోజుల పర్యటన **'అనంతమైన ప్రేమ ప్రయాణ సంస్థ** ఏర్పాటుచేసింది. ఈ సంస్థ రోబోయే రోజుల్లో ఏర్పాటు చేయబోయే కార్యక్రమాల్లో మీరూ వీలైతే పాల్గొనండి. బాబావారి ఆశీశ్శులు అందుకొనండి!! !!!

# ప్రభుస్తుతి

## ప్రభుస్తుతి

ఓ పర్‌వర్ధిగార్,
సర్వపోషకా! సర్వ రక్షకా!
నీవు ఆదియును
అంతమును లేని వాడవు,
అద్వయుడవు,
నిరుపమానుడవు,
నీ ప్రమాణమెవ్వరును
ఎరుంగనేరరు
నీవు వర్ణము,
నామము,
రూపము,
గుణములు లేని వాడవు.
నీవు అపరిమితుడవు
గంభీరుడవు,
ఊహాతీతుడవు,
భావనాతీతుడవు,
శాశ్వతుడవు
నాశము లేని వాడవు.
నీవు అవిభాజ్యుడవు,
దివ్యచక్షువులతో గాని
నిన్నెవరును చూడజాలరు
నీవు ఎల్లప్పుడు నుంటివి,
నీవు ఎల్లప్పుడు నున్నావు
నీవు ఎల్లప్పుడు నుందువు
నీవు అంతటను గలవు,
నీవు అన్నింట నున్నావు.
మరి నీవు అంతటికి
అన్నింటికి
ఆవలనుందువు.
నీవు ఆకాశమును గలవు
పాతాళమున గలవు
నీవు వ్యక్తుడవు
అవ్యక్తుడవు,
అన్ని భూమికలందున్నావు,
అన్ని భూమికల కతీతుడవు.
నీవు మూడు లోకాలలోనున్నావు
ముల్లోకాల కావలగూడ నున్నావు.
నీవు అగోచరుడవు,
స్వతంత్రుడవు.
నీవు సృష్టికర్తవు,
ప్రభువులకు ప్రభుడవు,
అందరి మనస్సులను
హృదయములను
ఎరిగిన వాడవు,
నీవు సర్వశక్తిమంతుడవు,
సర్వవ్యాపివి,
నీవే అనంతజ్ఞానము,
అనంత శక్తియు,
అనంత ఆనందమును.
నీవు జ్ఞానసాగరుడవు,
సర్వజ్ఞుడవు,
అనంత జ్ఞానివి,
త్రికాల వేదివి,
జ్ఞానమే నీవు,
నీవు సర్వదయాళుడవు,
నిత్య శుభంకరుడవు,
నీవు ఆత్మలకెల్ల నాత్మవు
అనంతగుణ విశిష్టుడవు,
నీవు సత్య, జ్ఞాన
ఆనందముల
త్రిమూర్తివి,
నీవే సత్యమునకు
మూలము,
ప్రేమ మహాసాగరుడవు,
నీవు పురాణ పురుషుడవు,
సర్వోత్తముడవు,
నీవు ప్రభుడవు,
పరమేశ్వరుడవు,
నీవు పరుడవు,
పరాత్పరుడవు,
నీవు పరబ్రహ్మవు,
అల్లాహ్,
ఇలాహీ,
యజ్‌దాన్,
అహురమజ్ దా,
ప్రియతముడైన
భగవంతుడవు,
నీవు 'ఈజద్' అనబడు
ఏకైక పూజ్యుడవు.

# పశ్చాత్తాప ప్రార్థన

**ఓం పరబ్రహ్మ - పరమాత్మా**
**యా - యాజ్‌దాన్**
**లా ఇలాహ్ ఇల్లిల్లాహ్**
**ఓ గాడ్ ఫాదర్ ఇన్ హెవెన్**
**ప**రమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప పడుచున్నాము
అసత్యము, అధర్మము,
అపవిత్రమును అగు
మా ప్రతి తలంపునకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పలికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని, ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకును
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకును,
సమస్త కపటవర్తనమునకును,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకును,
సమస్త పరనిందలకు,
పరోక్ష నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చునట్టి
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసినట్లు
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపములన్నిటిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని, మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలులమగుచున్న
మమ్ములనందరిని క్షమింప
వేడుకొనుచున్నాము.

# మండలి ప్రార్థన

ప్రియ దైవమా!

నిన్ను అధికాధికముగా ప్రేమించునట్లును, ఇంకను అధికముగా నీతో ఐక్యమగునంతటి అర్హతగల వారమగునంతవరకును నిన్నింకను అధికముగ ప్రేమించునటుల మాకందరకు సహాయము చేయుము.

మరియు చిట్టచివరి వరకు బాబా కొంగును దృఢముగా పట్టుకొని ఉండుటకై మాకందరకు సహాయము చేయుము.

# జీవిత సభ్యత్వం

**2016 ఫిబ్రవరి నెలలో పంపిన వారి వివరాలు**

| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | ఫిబ్రవరి,16 | వాడపల్లి ఆదినారాయణ, విశాఖపట్నం | రూ.1000.00 |
| 2. | ఫిబ్రవరి,16 | డి.వి. ఆనంద్ కుమార్, రాగోలు, శ్రీకాకుళం | రూ.500.00 |
| 3. | ఫిబ్రవరి,16 | ఎస్. శ్రీరాములు, సింధనూర్, కర్ణాటక | రూ.1000.00 |
| 4. | ఫిబ్రవరి,16 | సింధె ఆంజనేయులు, బొంగుళూరు, మెదక్ | రూ.1000.00 |
| 5. | ఫిబ్రవరి,16 | జి. మెహెర్‌బాబా, రామగిరి, నల్గొండ | రూ.1000.00 |
| 6. | ఫిబ్రవరి,16 | అవతార్ మెహెర్‌బాబా సెంటర్, పోతయ్యవలస, శ్రీకాకుళం | రూ.1000.00 |
| 7. | ఫిబ్రవరి,16 | ఇ. నారాయణస్వామి, కొప్పలకొండ, అనంతపూర్ | రూ.500.00 |
| 8. | ఫిబ్రవరి,16 | ఆర్. సరళ సారథి, రాజాం, శ్రీకాకుళం | రూ.500.00 |
| 9. | ఫిబ్రవరి,16 | కె. సురేష్, వరంగల్ | రూ.500.00 |
| | | మొత్తం | **రూ. 7000.00** |

## మా అడ్రస్:

ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్,
ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ పోస్టు,
సికింద్రాబాద్-500087.
ఫోన్: 99595-53218. **email: malladisukku@gmail.com**

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

**Editor: D. Nirmaladevi**

RNI No. APTEL/2002/7310, Postal Concession: R&D/RNP/HSE/789/2014-2016, **Dt.06-01-2014,** Date of Publication 17th of every month, Posted at Patrika Channel on 19 / 20th every month.